ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కరీంనగర్ fb.com/vaartha

Published from Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 341 పేజీలు: 8+16 వెల: 6.50



ఆస్పత్రిలో శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్ 3

కెనడా ప్రధాని రేసులో భారత్ సంతతి నేతలు 5




## ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

### 8న ఓట్ల లెక్కింపు

### షెడ్యూలు ప్రకటించిన సిఇసి రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ, జనవరి 7:** ఢిల్లీఅసెంబ్లీకి ఎన్నికల షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. బహుశా ఇవే నా చివరి ఎన్నికల నోటిఫికేషన్ అంటూ సిఇసి రాజీవ్‌కుమార్ ఛలోక్తులతో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును ప్రకటించారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5వ తేదీ పోలింగ్ జరుగుతుందని, ఎనిమిదవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. ఫలితాలు కూడా వెనువెంటనే ప్రకటిస్తారు. మొత్తం 70 నియోజకవర్గాల్లో 12 నియోజకవర్గాలు రిజర్వ్‌కేటగిరీలో ఉన్నాయి. మొత్తం 13,033 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేసారు. మొత్తం 1.55 కోట్లమంది ఓటర్లకు ఒకేదశలో పోలింగ్‌ను నిర్వహిస్తున్నారు. వీరిలో 2.08 లక్షలమంది తొలి ఓటర్లు ఉన్నారు. జనవరి 17వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం ఉపసంహారణకు జనవరి 20వ తేదీగా నిర్ణయించింది. మంగళవారం నుంచే దేశరాజధానిలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నట్లు తెలుస్తోంది. రెండులక్షల యువ ఓటర్లు మొదటిసారి ఢిల్లీ ఎన్నికల్లో పాల్గొంటున్నారని సిఇసి తెలిపారు. పోలింగ్ మొత్తం ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అనేక కార్యాచరణలు అమలుచేస్తున్నామన్నారు. వయోవృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లుచేసామన్నారు. >>2



టిబెట్ ప్రాంతంలో భూకంపానికి వల ఇళ్లు ధ్వంసమైన దృశ్యం

## నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో వణికించిన భూకంపం

### 126 మంది మృతి

### 130 మందికిపైగా తీవ్ర గాయాలు

### వందలాది ఇళ్లు నేలమట్టం

**కఠ్మాండు, జనవరి 7:** హిమాలయ దేశాలు నేపాల్-టిబెట్ సరిహద్దులను భారీ భూకంపం వణికించింది. మంగళవారం ఉదయం ఇక్కడ 7.1 తీవ్రతతో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈవిపత్తు కారణంగా టిబెట్‌లో ఇప్పటివరకు కనీసం 126 మంది మరణించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. మరో 130మంది గాయపడినట్లు తెలిపింది. మృతులసంఖ్య మరింత పెరిగే అవకాశంఉన్నట్లుసమాచారం. నేపాల్-టిబెట్ సరిహద్దుకు >>7



టిబెట్ సరిహద్దుల్లో నేలమట్టమైన నిర్మాణాలు



## హైకోర్టులో క్వాష్ డిస్మిస్.. సుప్రీంకు కెటిఆర్

### హైకోర్టు తీర్పుతో దూకుడు పెంచిన ఎసిబి..

### హైదరాబాద్, మచిలీపట్నంలో గ్రీన్‌కో కార్యాలయాల్లో సోదాలు, కీలక పత్రాల జప్తు

### పదిరోజుల పాటు అరెస్టు చేయకుండా స్టే విధించాలన్న కెటిఆర్ వినతికి ధర్మాసనం తిరస్కృతి

### సుప్రీంలో కేవియట్ దాఖలు చేసిన సర్కారు

### నేడు ఎసిబి విచారణకు అర్వింద్ కుమార్

### కొత్త మలుపు తిరిగిన 'ఫార్ములా' కేసు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసులో మంగళవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత కెటిఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేయగా దీనిపై వెను >>2

## 'రేసు'లో తప్పు చేయలేదు..

### న్యాయపోరాటం సాగిస్తా: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి7:** ఫార్ములా ఈకార్ రేసులో తాను తప్పు చేయలేదని, ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా న్యాయపరమైన పోరాటం చేస్తామని తెలిపారు. ఫార్ములా ఈ కారు కేసులో సుప్రీంకోర్టులో తన పోరాటం కొనసాగుతుందని, భారత న్యాయస్థానాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. మంగళవారం రాత్రి నందినగర్‌లోని తన నివాసంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తనపై పెట్టిన కేసు కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యానన్నారు. తనపై పెట్టింది అక్రమ కేసు అని, రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. అవినీతిపరులకు ఇతరులు ఏం చేసినా అవినీతిగానే >>2


విచారణకు 16న రండి: ఇడి నోటీసు 2




## హైకోర్టు సిజె అలోక్ అరాధే బదలీ

### బాంబే హైకోర్టు సిజె బదలీకి కూడా కొలీజియం సిఫారసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** తెలంగాణ,బాంబే హైకోర్టుల ప్రధాన న్యాయమూ ర్తులను బదలీ చేసేందుకు సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధేను బాంబే హైకోర్టుకు, బాండే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ్‌ను ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలీజియం సిఫారసు చేసింది. ఈ మేరకు మంగళవారం సమావేశమైన సుప్రీంకోర్టు సీజే జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని ఐదుగురు జడ్జిలతో కూడిన సుప్రీంకోర్టు కొలీజియం ఈ సిఫారసలను చేసింది. జస్టిస్ అలోక్ అరాధే 2023 జులైలో తెలంగాణ హైకోర్టు >>2



## 'కృత్రిమ మేధ'లో కోటి మందికి శిక్షణ

### భారత్‌లో భారీగా పెట్టుబడులు

### మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల

**బెంగళూరు, జనవరి 7:** భారత్‌లో టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధపై కోటిమందికి శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్ల స్పష్టంచేసారు. భారత్‌లో వచ్చే రెండేళ్లలో మూడు బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతామని, అలాగే 2030 నాటికి కోటిమందికిపైగా కృత్రిమ మేధపై శిక్షణ ఇస్తామని అంతేకాకుండా క్లౌడ్, యెఐ ఇన్‌ఫ్రాలపైనే తమ పెట్టుబడులు ఉంటాయని ఆయన స్పష్టంచేసారు. స్థానికంగా కంపెనీ కృత్రిమ మేధపై నిర్వహించిన ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ భారత్‌ఎఐ ఫస్ట్ అన్న లక్ష్యంతో ఈపెట్టుబడులతోముందుకు వచ్చామన్నారు. దీనివల్లప్రజలు, సంస్థలు కూడా దేశవ్యాప్తంగా విస్తృత ప్రయోజనాలు పొందగలుగుతాయన్నారు. భారత్ ఇపుడు శరవేగంగా కృత్రిమ మేధలో అభివృద్ధి చెందుతోందన్నారు. కంపెనీ ఇచ్చే శిక్షణ అడ్వాంటేజ్ ఇండియా >>2

## మెట్రోల డిపిఆర్‌లు మార్చి చివరకు పూర్తి



### శామీర్‌పేట - మేడ్చల్ మెట్రోల ప్రారంభంలో భారీ జంక్షన్

### హెచ్‌జిసిఎల్ కింద రేడియల్ రోడ్లు

### సమీక్షలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి7:** ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్‌లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్‌శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్‌మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు. మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలని, అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆజంక్షన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ >>2

## 'అనుమల'కు అనుమతి

### ఐఐటి రూర్కీ సౌజన్యంతో సాగర్ స్పిల్‌వే గోతుల పూడ్చివేతకు రంగం సిద్ధం: మంత్రి ఉత్తమ్



జలసౌధలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్, జానారెడ్డి

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ స్పిల్‌వేపై ఏర్పడిన గోతు లను పూడ్చివేతకు ఐ.ఐ.టీ రూర్కీ వారి ఆధ్వర్యంలో అధ్యయనం చేసి వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. నెల్లికల్లు ఎత్తిపోతల పథకం ఫేజ్1పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు పనులు ముమ్మరం చేయాలని సూచించారు. వచ్చే ఖరీఫ్ నాటికీ నీళ్లు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నెల్లికల్లు ఎత్తిపోతల పథకంతో సహా హైలెవల్, లోలెవల్,లింక్ కెనాల్‌లతో పాటు సాగర్‌స్పిల్ వే మీద పడిన గుంటల పూడ్చివేతపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జలసౌధలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నల్లగొండ లోకసభ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,శాసనసభ్యులు జయవీర్ రెడ్డి,మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి,నీటిపారుదల శాఖా ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఆర్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఇ. ఎన్.సి అనిల్ కుమార్, ఇ. ఎన్.సి.ఓ.యం విజయభాస్కర్ రెడ్డి,డిప్యూటీ ఇ.ఎన్.సి కే. శ్రీనివాస్,నల్గొండ ఎస్.ఇ అజయ్ కుమార్ సి.ఇ కే. శ్రీధర్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీటిని అందించే నెల్లికల్లు ఎత్తిపోతల పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.664.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ ఎత్తిపోతల పథకం పూర్తి అయితే 24,624 ఎకరాల ఆయకట్టును సేద్యంలోకి వస్తుందన్నారు.ఖరీఫ్ సీజన్ నాటికి మొదటి దశ పూర్తి అయితే 7,600 ఎకరాలకు నీరందించవచ్చన్నారు.సాగునీటి గరిష్ఠ వినియోగం కోసం హైలెవల్,లోలెవల్ కెనాల్ ల మధ్యలో చేపట్టిన లింక్‌కెనాల్ పనులను వేగిరపరచాలన్నారు.15 కిలోమీటర్ల పరిధిలో 62.26కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ కాలువ నిర్మాణం కోసం కావలసిన 65.02 ఎకరాలకు భూసేకరణ చేయాల్సి ఉండగా ఇప్పటికే 43.31 ఎకరాల భూమిని సేకరించినట్లు మంత్రి వివరించారు..త్వరితగతిన టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి పనులు ప్రారంభించాలన్నారు. చివరి భూములకు నీరు అందేలా ఏ.యం.ఆర్.,ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్ట్ ల పరిధిలోని 90.43 కిలోమీటర్ల మేర కాలువలను మరమ్మతు చేయాలని ఆయన ఆదేశించారు. రూ. 42.26 కోట్ల వ్యయంతో దీనికోసం అవుతుందని ఆయన తెలిపారు. 60 మిల్లీమీటర్ల మేర కాంక్రీట్ లైనింగ్‌తో మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించినట్లు ఈ సందర్భంగా మంత్రి వివరించారు.సాగర్ ఆయకట్టు పరిధిలోని 39 ఐ. డి.సి ఎత్తిపోతల పథకాలలో ఎక్కువ భాగం పనిచేయడం లేదని అన్నారు.,పనిచేయని వాటిని గుర్తించి మరమ్మతులకు అయ్యే వ్యయం తాలూకు అంచనాలు రూపొందించాలని సూచించారు. వాటిని సత్వరమే పునరుద్ధరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అనుమల చెక్ డ్యామ్ నిర్మాణానికి పాలనా పరమైన అనుమతులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.


ఇరాన్‌లో 901 మందికి మరణ శిక్ష అమలు 5


## 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్!

### బిల్లుల బకాయిలే కారణం

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో గత 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించకపోతే ఈ నెల 10 నుంచి అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేస్తామని అసోసియేషన్ ప్రకటించింది. గత 12 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించకపోవడం వలన నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఆర్థికంగాచాలా ఇబ్బందులు పడుతున్నాయని.. ఇంకా సేవలు కొనసాగించే పరిస్థితి లేకపోవడం వలన ఈ నిర్ణయం తీసుకున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వడ్డిరాజ్ రాకేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 10వ తేది లోగ >>2


## బిజెపి కార్యాలయం ముట్టడి

### కోడిగుడ్లు, రాళ్లతో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల దాడి

### కర్రలతో కొట్టుకున్న రెండు పార్టీల కార్యకర్తలు

### పలువురి అరెస్టు

**హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:** నగరంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ కార్యాలయాల వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి కార్యకర్తల దాడుల పరంపరం కొనసాగింది. బిజెపి మాజీ ఎంపి రమేష్ బిదురి ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ యూత్‌కాంగ్రెస్ శ్రేణులు బిజెపి కార్యాలయాన్ని ముట్టడించారు. యూత్ కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు గాంధీభవన్ నుంచి నాంపల్లి బిజెపి కార్యాలయానికి భారీగా చేరుకుని కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో బిజెపి కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బిజెపి కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బిజెపి నేతల మధ్య తీవ్రస్థాయిలో దాడుల పరంపరం కొనసాగింది. బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ శ్రేణులు కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేశారు. బిజెపి నాయకులు సైతం కాంగ్రెస్ శ్రేణులపై తిరగబడ్డారు. ఈక్రమంలో కర్రలతో రెండు పార్టీల కార్యకర్తలు కొట్టుకున్నారు. ఈ దాడిలో బిజెపి కార్యకర్తలకు తలకు గాయం అయింది. వెంటనే వారిని >>7



హైదరాబాద్‌లోని బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళనల దృశ్యం

## తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..

### కెటిఆర్‌పై మంత్రి పొంగులేటి విమర్శలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి7:** తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని, తప్పు ఒప్పులు తేల్చేది కోర్టులు. తప్పు చేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూకేటీఆర్ ఏసీబీ కేసుపై ఆయన స్పందించారు. కోర్టులు, వ్యవస్థల ముందు బలప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. మాకు బిఆర్ఎస్ నాయకులు టార్గెట్ కాదు...మేము ఎవరినీ టార్గెట్ చేయడం లేదని తెలిపారు. కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు?కోర్టు తీర్పు తర్వాత కేటీఆర్ ట్వీట్ పై పొంగులేటి శ్రీనివాసరెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ మారలేదు..ఆయన రైటర్ మారినట్లుందన్నారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ >>2



మంగళవారం కర్ణాటకలోని శ్రీ క్షేత్ర ధర్మస్థలలో ఓ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## 'కృత్రిమ మేధ'లో కోటి మందికి శిక్షణ

>> పథకంలో రెండో విడతగా ఉంటుందని సత్యానాదెళ్ల స్పష్టంచేసారు. గత ఏడాదే కంపెనీ అడ్వాంటేజ్‌ను ప్రారంబించింది. 20 లక్షలమందికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై 2025 కల్లా శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ఈ సీనకంప్రారంభించింది. ఇప్పటివరకూ 2.4 మిలియన్లమందికి శిక్షణ పూర్తిచేసామని, మిగిలినవారికి కూడా ఏడాదిలోపే శిక్షణ పూర్తిచేస్తామన్నారు. 65 శాతం శిక్షణ పొందినవారు మహిలలే ఉన్నారని, 74శాతం రెండు,మూడోశ్రేణి నగరాలనుంచే వచ్చారన్నారు. భారత్‌లోని డేటాసెంటర్లలో మైక్రోసాఫ్ట్ క్లౌడ్, ఎఐ ఇన్‌ఫ్రాను అభివృద్ధిచేస్తుందని, మొత్తం మూడు డేటాసెంటర్ రీజియన్లు ఉన్నాయని 2026 నాటికి నాలుగో కేంద్రం కూడా వాడుకలోకి వస్తుందన్నారు. దేశ డిమాండ్‌ను బట్టి కంపెనీ ఎఐ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా అభివృద్ధిచేస్తున్నదన్నారు. గిట్‌హబ్ ప్లాట్‌ఫామ్‌పై మాట్లాడుతూ ఈ హబ్‌లో 2028 నాటికి అతిపెద్ద డెవలపర్ కమ్యూనిటీని ఏర్పాటుచేసుకుంటామన్నారు. జెన్‌ఎఐ ప్రాజెక్టులు ఇప్పటివరకూ 30,594ప్రాజెక్టులకు సేవలందించామని,అమెరికా తర్వాత భారత్ మాకు అతిపెద్దప్రాజెక్టులున్న దేశం అని సత్యనాదెళ్ల అన్నారు.

## 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్!

>> సమస్యలు పరిష్కరించని యెడల,. ఆరోగ్యశ్రీ సేవలు పూర్తిగా నిలిపి వేస్తామని.. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యం, ఆరోగ్యశ్రీ సీఈవోకి తెలియచేయటం జరిగిందని తెలిపారు. గత 6 నుంచి 8 నెలలుగా పాత బకాయిలను పూర్తిగా విడుదల చేయాలని.. భవిష్యత్ చెల్లింపులను క్రమబద్ధీకరించాలని తాము పదేపదే కోరుతున్నప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హాస్పిటల్స్ సేవలందించడం కష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 10వ తేదీలోగా ఆసుపత్రుల సమస్యలను పరిష్కరించకుంటే, మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని తానా కింద ఉన్న ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఓపీ సేవలతోపాటు ఐపీ సేవలు రెండింటినీ నిలిపివేయవలసి వస్తుందని తెలియజేశారు.

## మెట్రోల డిపిఆర్‌లు మార్చి చివరకు పూర్తి

>> లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలికవసతులు) శ్రీనివాసరాజు,ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శిఅజిత్‌రెడ్డి, పురపాలక.. పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు సిజె అలోక్ అరాధే బదలీ

>> ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో మరొకరు తెలంగాణ హైకోర్టు సీజేగా త్వరలో రానున్నారు. కాగా, పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌ను సుప్రీంకోర్టు జడ్జిగా నియమించేందుకు కొలీజియం సిఫారసు చేసింది. 2011 నవంబర్‌లో కేరళ హైకోర్టు జడ్జిగా నియమితులైన జస్టిస్ చంద్రన్... ఆ తర్వాత పట్నా హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు. 2023 మార్చి 29 నుంచి అదే హోదాలో కొనసాగుతున్నారు. కొలీజియం సిఫారసును కేంద్రం ఆమోదిస్తే... సుప్రీంకోర్టులో మొత్తం జడ్జీల సంఖ్య 33కి చేరుకోనుంది.

## ఫిబ్రవరి 5న ఢిల్లీ ఎన్నికలు

>> వారు ఎలాంటికష్టం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. 85 ఏళ్లకుపైబడిన వారు మాత్రం తమ ఓటు హక్కును ఇంటినుంచి వేసుకోవచ్చన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తమ పార్టీ కార్యకర్తలందరినీ వారివారి ఏర్పాట్లలో ఉండాలని సూచించారు. కార్యకర్తలే మాకు కొండంత బలం అని ఇదే మనకు కీలకమైన సమయం అని ఆయన అన్నారు. ఈ ఎన్నికలు అభివృద్ధిపనులు, దూషణలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని కేజ్రీవాల్‌పేర్కొన్నారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా మాట్లాడుతూ పోలింగ్ తేదీలను ఆయన స్వాగతించారు. అభివృద్ధిచెందిన ఢిల్లీని సృష్టించే పార్టీకి వేస్తారని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ మహానగరం అన్నిరంగాల్లో అభివృద్ధిచెందేందుకు వీలుగా ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో శరవేగంగా కృషిజరుగుతున్నదన్నారు. కాగా కేంద్ర ఎన్నికల కమిషనర్ తన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈవీఎంలలో అవకతవకలు ఉండవని కొట్టిపారేసారు. ఈవీఎంలు హ్యాకింగ్‌చేయడం అసంభవమని స్పష్టంచేసారు. అవకతవకలు జరుగుతున్నాయన్న ప్రతి ఫిర్యాదుపైనా విచారణజరిపామని అవన్నీ నిరాధారమైనవేనని తేలిందన్నారు. ఇప్పటికే కోర్టులు 42సార్లు తీర్పులు చెప్పాయని సిఇసి ఈసందర్భంగా గుర్తుచేసారు. ఈవీఎంలకు ఉపయోగించిన టెక్నాలజీ హ్యాకింగ్‌కు వీలులేని టెకానలజీ అని ఆయన అన్నారు. అలాగే ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపైనా సిఇసి స్పందించారు. ఆప్ బిజెపిలు రెండూ కూడా ఓటర్ల జాబితాలపై విమర్శలుచేసుకున్న సంగతి తెలిసిందే. వారికిష్టమైనవారిపేర్లను జోడించి వ్యతిరేకించేవారి పేర్లను తొలగించారని ఒకరిపై ఒకరు ఫిర్యాదులుచేసుకున్నారు. వీటిపైనా వచ్చిన ఫిర్యాదుల్లో వాస్తవం లేదని సిఇసి స్పష్టంచేసారు. ఓటర్లజాబితాలపరంగా ఎన్నికలసంఘం అత్యంత సంక్లిష్టమైన విధానాలను ఆచరిస్తోందని అన్నారు. అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ మూడోసారి ఎన్నికయి పాలన పగ్గాలుచేపట్టేందుకు సిద్ధం అవుతుంటే కాంగ్రెస్,బిజెపిలు ఈసారి ఎలాగైనా పాగా వేయాలన్నలక్ష్యంతో ఎన్నికల్లో పోటీపడుతున్నారు.ఈఎన్నికల్లో ఇండియాకూటమి భాగస్వామే అయినప్పటికీ ఆప్, బిజెపిలపై కాంగ్రెస్ ఒంటరిపోరుచేస్తోంది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 07/01/2025
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 769407
2nd Prize Rs.7000/- 02059
3rd Prize Rs.3500/-
07088 16968 18114 18663 45664
46873 57778 78346 82667 83060
4th Prize Rs.200/-
1819 2459 2831 3721 4523
5588 7171 8957 9154 9892
5th Prize Rs.100/-
0810 1193 1562 5052 5574
6306 6784 7960 8428 8474
6th Prize Rs.50/-
0162 1563 4345 5598 7439 9183
0171 1836 4392 5783 7499 9219
0176 1948 4439 5822 7537 9295
0181 2150 4502 5843 7553 9421
0182 2159 4515 6003 7901 9438
0277 2541 4598 6212 7907 9454
0382 2702 4614 6255 7924 9518
0716 2857 4738 6345 8033 9639
0767 2924 4896 6428 8044 9680
0783 2945 4938 6664 8087 9710
0831 3115 4969 6748 8127 9723
1042 3295 5180 6756 8142 9792
1290 3401 5221 6757 8691 9805
1411 3515 5242 6822 8699 9904
1421 3591 5301 7028 8733 9973
1480 3642 5329 7210 8811
1560 3752 5490 7265 8894

SINGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 735130
2nd Prize Rs.7000/- 68879
3rd Prize Rs.3500/-
03418 04283 16417 19558 28495
48421 55873 71827 81619 93396
4th Prize Rs.200/-
0547 1633 2520 3047 4071
5268 6132 8549 9525 9686
5th Prize Rs.100/-
0186 0574 1051 3915 4344
4365 4579 6900 7344 9783
6th Prize Rs.50/-
0085 1281 3206 4609 6268 8337
0165 1364 3370 4711 6284 8354
0259 1413 3521 4986 6322 8419
0338 1461 3563 5146 6484 8576
0369 1498 3760 5181 6603 8842
0416 1602 3788 5206 6680 9038
0451 1656 3819 5290 6875 9049
0476 1750 3837 5637 6908 9064
0504 1887 3879 5713 7311 9142
0759 1896 3966 5739 7376 9201
0847 2242 4021 5743 7459 9249
0852 2552 4087 5866 7846 9347
0856 2606 4092 5912 7948 9487
0985 2654 4176 6116 7964 9875
1023 2769 4264 6128 7974 9889
1122 3169 4339 6187 8035
1171 3174 4511 6236 8064

KUIL SERIES Dr No:28
1st Prize Rs.100000/- 339162
2nd Prize Rs.7000/- 00356
3rd Prize Rs.3500/-
33137 43444 44967 46054 54382
65819 70981 79886 90070 93206
4th Prize Rs.200/-
0014 0952 1130 1182 1234
1299 3064 3364 4979 5417
5th Prize Rs.100/-
0005 1712 2346 4817 4944
6306 6310 7457 8301 8777
6th Prize Rs.50/-
0139 1691 3171 4847 6241 8367
0239 1694 3201 4916 6319 8729
0317 1795 3384 4989 6779 8762
0495 1837 3433 4994 6845 8960
0535 1869 3596 5047 6855 9102
0555 1969 3617 5061 6859 9126
0703 2312 3747 5115 6972 9198
0744 2500 3882 5157 7119 9334
0835 2581 4075 5206 7131 9582
0908 2627 4100 5299 7501 9591
0956 2635 4132 5307 7615 9669
1122 2646 4154 5397 7683 9757
1345 2689 4424 5457 7871 9812
1558 2882 4450 5625 8030 9856
1634 2980 4465 5878 8079 9906
1655 3125 4501 5880 8197
1656 3145 4523 6045 8223

ROSA SERIES Dr No:28
1st Prize Rs.100000/- 477240
2nd Prize Rs.7000/- 71767
3rd Prize Rs.3500/-
03562 10650 17251 26452 27539
49528 58308 72190 90261 93710
4th Prize Rs.200/-
0456 1102 3096 3545 4874
5033 5535 5729 6746 7659
5th Prize Rs.100/-
0823 2608 2684 3856 5582
7198 7664 8860 9658 9740
6th Prize Rs.50/-
0108 1973 3732 5688 6936 8311
0137 2082 3769 5749 6957 8318
0174 2157 3791 5806 6964 8341
0277 2244 3915 5885 7224 8560
0352 2524 3943 6021 7256 8572
0494 2537 4061 6026 7303 8669
0495 2658 4155 6041 7391 8992
0626 2758 4379 6060 7418 9321
0940 2864 4475 6064 7519 9484
1287 3006 4651 6113 7533 9592
1448 3287 4784 6131 7572 9651
1520 3291 5068 6139 7583 9690
1562 3295 5104 6211 7668 9710
1674 3484 5110 6244 7839 9782
1825 3616 5223 6340 7871 9944
1848 3628 5300 6501 8109
1874 3722 5660 6755 8200

DEAR SERIES Dr No:28
1st Prize Rs.100000/- 982462
2nd Prize Rs.7000/- 81629
3rd Prize Rs.3500/-
05026 29494 38104 38282 43442
66186 78028 85739 99135 99572
4th Prize Rs.200/-
0184 1111 1727 4003 4877
7135 7143 7408 7455 9529
5th Prize Rs.100/-
0046 3061 3671 3810 4074
6054 7973 7985 8075 8498
6th Prize Rs.50/-
0121 1967 3403 5139 7108 8904
0231 2079 3510 5147 7112 8948
0264 2130 3634 5184 7173 8958
0551 2222 3893 5236 7252 9019
0590 2434 4036 5467 7485 9198
0681 2436 4106 5503 7569 9242
0725 2507 4119 5552 7807 9385
0800 2520 4145 5724 7832 9422
0871 2622 4155 5750 7964 9534
0931 2804 4182 5844 7968 9540
0942 2855 4233 5963 8292 9605
1140 2914 4330 6245 8473 9612
1266 2958 4503 6538 8516 9726
1415 3099 4813 6680 8537 9982
1518 3105 4890 6797 8592 9988
1552 3172 4993 6805 8765
1564 3186 5030 6989 8791

THANGAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 314747
2nd Prize Rs.7000/- 50374
3rd Prize Rs.3500/-
05344 39965 43199 47362 73866
76413 79000 79195 89217 90241
4th Prize Rs.200/-
1657 1890 3000 3513 4915
5708 7690 8254 9107 9753
5th Prize Rs.100/-
0857 1231 2223 3672 3821
4831 5202 5358 7814 9689
6th Prize Rs.50/-
0103 1206 3552 4903 6402 7970
0208 1278 3585 4905 6460 7981
0273 1348 3942 5095 6492 8053
0347 2124 4085 5125 6574 8305
0422 2486 4139 5142 6684 8406
0446 2596 4225 5194 6732 8416
0470 2667 4315 5546 6803 8590
0512 2752 4378 5717 6816 8632
0552 3017 4404 5727 7033 9102
0554 3094 4436 5804 7288 9114
0612 3131 4537 6039 7289 9176
0805 3198 4588 6131 7291 9563
0919 3298 4596 6225 7454 9755
1020 3351 4654 6281 7701 9862
1069 3358 4666 6297 7719 9945
1134 3433 4687 6300 7740
1165 3539 4881 6372 7759

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/01/2025
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:28
1st Prize Rs.100000/- 843266
2nd Prize Rs.7000/- 47135
3rd Prize Rs.3500/-
02094 12372 15457 49340 51366
51919 58019 64120 76495 78620
4th Prize Rs.200/-
0000 0014 0874 1589 2024
2295 3009 8115 8659 8783
5th Prize Rs.100/-
0456 0502 1309 1838 5004
5015 5978 7080 7634 9273
6th Prize Rs.50/-
0035 1492 2968 4787 6691 7880
0147 1496 3011 4885 6694 7922
0294 1542 3065 5083 6780 8028
0296 1688 3355 5159 6830 8101
0361 1736 3380 5200 6961 8262
0378 1878 3440 5491 6964 8466
0471 2013 3563 5764 7226 8469
0647 2108 3602 5821 7351 8503
0683 2116 3620 5980 7395 8624
0738 2122 3858 5992 7432 8842
0915 2202 3921 6018 7441 9016
0927 2285 3937 6033 7470 9306
1134 2365 3947 6169 7650 9351
1172 2545 4071 6244 7690 9544
1301 2587 4206 6314 7784 9947
1397 2635 4310 6507 7854
1421 2891 4628 6598 7861

NALLANERAM SERIES Dr No:28
1st Prize Rs.100000/- 465717
2nd Prize Rs.7000/- 16771
3rd Prize Rs.3500/-
08972 29797 37587 43948 66727
68493 73179 77186 79600 92879
4th Prize Rs.200/-
0705 0736 1109 1672 2838
3459 5792 6230 6602 9211
5th Prize Rs.100/-
0918 1404 2663 5333 5353
5437 5790 6353 7232 9264
6th Prize Rs.50/-
0087 2212 3715 4889 6633 8440
0178 2368 3719 4944 6969 8548
0274 2375 4075 5080 7126 8751
0356 2404 4116 5151 7148 8892
0360 2505 4297 5287 7150 8897
0565 2572 4323 5317 7151 9015
0791 2578 4356 5563 7176 9027
0978 2652 4366 5672 7375 9225
1280 2931 4383 5744 7429 9435
1415 2968 4417 6007 7440 9477
1428 2980 4434 6044 7595 9729
1439 3107 4465 6206 7617 9747
1519 3480 4496 6293 7726 9817
1615 3523 4511 6344 7872 9884
1872 3526 4584 6435 8265 9958
1888 3607 4618 6455 8325
2122 3669 4786 6552 8344

KUMARAN SERIES Dr No:28
1st Prize Rs.100000/- 136671
2nd Prize Rs.7000/- 27191
3rd Prize Rs.3500/-
09954 19233 48281 49485 59168
59430 61880 75464 78883 99091
4th Prize Rs.200/-
0815 0983 1344 1450 1785
1812 4309 6214 7882 8372
5th Prize Rs.100/-
1933 2534 5179 6270 6884
7228 7719 8794 9796 9896
6th Prize Rs.50/-
0067 1502 2699 4434 6388 8102
0109 1592 2765 4607 6410 8157
0329 1611 2924 4751 6412 8199
0438 1614 2989 4791 6502 8217
0448 1705 3100 4828 6509 8229
0522 1710 3145 5012 6717 8390
0734 1958 3165 5071 6780 8632
0774 2021 3176 5121 7072 8679
0972 2122 3245 5339 7114 8716
0986 2133 3387 5401 7141 8726
1077 2154 3472 5506 7253 8896
1105 2402 3525 5673 7317 9256
1161 2404 3603 5818 7606 9833
1235 2418 3802 6049 7757 9863
1243 2419 3862 6145 7828 9965
1348 2603 4301 6250 7976
1495 2607 4407 6334 8066

VISHNU SERIES Dr No:28
1st Prize Rs.100000/- 642294
2nd Prize Rs.7000/- 53263
3rd Prize Rs.3500/-
06239 11751 14633 38402 54142
71523 74380 83120 93338 98089
4th Prize Rs.200/-
1109 1232 2194 3197 4386
4953 6050 7735 9676 9784
5th Prize Rs.100/-
0530 1266 1473 4679 4812
5684 8755 9183 9796 9828
6th Prize Rs.50/-
0006 1205 3735 5526 6817 8420
0035 1256 3826 5870 6820 8486
0243 1269 3847 5924 6959 8571
0253 1544 4005 6043 7115 8603
0264 1549 4075 6268 7243 8606
0273 1810 4233 6287 7451 8880
0312 1815 4260 6392 7499 8887
0399 2143 4359 6433 7651 8903
0402 2349 4550 6479 7656 9024
0532 2438 4593 6538 7721 9067
0635 2853 4598 6556 7733 9094
0774 2860 4630 6587 7751 9157
0799 2929 4839 6647 7901 9229
0878 3036 5202 6658 7956 9816
1054 3046 5207 6728 8248 9951
1071 3069 5250 6749 8285
1193 3730 5472 6761 8299

SWARNALAXMI SERIES Dr No:28
1st Prize Rs.100000/- 449243
2nd Prize Rs.7000/- 84310
3rd Prize Rs.3500/-
16424 27712 38299 49682 51483
62631 73359 84946 95294 95740
4th Prize Rs.200/-
0576 1571 4916 5565 6171
6272 7063 8579 9071 9585
5th Prize Rs.100/-
0021 0462 0562 2246 3346
4189 6358 6388 8028 9100
6th Prize Rs.50/-
0107 1789 3517 5080 6826 8433
0231 1811 3569 5222 6891 8582
0245 2042 3611 5311 6897 8618
0361 2440 3613 5393 6976 8815
0410 2509 3634 5446 7059 8929
0520 2608 3805 5559 7123 9067
0566 2678 3891 5755 7148 9089
0696 2751 3977 5949 7210 9286
0702 2899 3987 6140 7321 9363
1073 2953 4449 6187 7551 9378
1163 2970 4600 6194 7575 9529
1250 2985 4612 6280 7802 9535
1311 2988 4677 6339 7929 9580
1449 3116 4770 6447 7982 9872
1731 3129 4803 6543 8182 9878
1738 3167 4950 6551 8285
1748 3263 5055 6814 8292

LION SERIES Dr No:28
1st Prize Rs.100000/- 859797
2nd Prize Rs.7000/- 61532
3rd Prize Rs.3500/-
15535 26268 37788 48227 48784
59482 72635 83686 94500 94697
4th Prize Rs.200/-
1892 2146 2909 4265 4373
5361 5455 6627 9460 9748
5th Prize Rs.100/-
1780 2147 2227 2428 4790
4853 4921 5106 7610 8353
6th Prize Rs.50/-
0033 1400 3146 4364 6779 8534
0041 1426 3156 4616 7001 8541
0194 1576 3320 4634 7018 8559
0197 1684 3495 4766 7033 8906
0247 2066 3644 5069 7080 8913
0475 2100 3663 5138 7092 9168
0503 2176 3669 5215 7414 9184
0605 2253 3675 5317 7522 9236
0610 2629 3750 5544 7632 9467
0806 2703 3773 5704 7720 9489
1003 2727 3788 5729 7749 9690
1238 2812 4036 5943 8052 9741
1242 2910 4059 6040 8146 9907
1253 3015 4103 6078 8379 9947
1268 3019 4208 6363 8385 9959
1283 3068 4274 6593 8513
1344 3120 4341 6741 8519


## 'రేసు'లో తప్పు చేయలేదు..

>> కనిపిస్తుందన్నారు. ఫార్ములా ఈకార్ రేసు వ్యవహారంలో పైసా అవినీతి జరగలేదన్నారు. తెలంగాణ ఇమేజ్‌ను పెంచేందుకే పార్ములా ఈరేస్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తనపై కేసు పెట్టారని ఆరోపించారు.ఏసీబీ అధికారులు లాయర్ల సమక్షంలో విచారణ జరపాలని హైకోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు. బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, చట్టపరమైన రక్షణ కల్పించాలని కోర్టును కోరుతానని పేర్కొన్నారు. తమ పార్టీకి చెందిన పట్నం నరేందర్ రెడ్డి విచారణలో ఇవ్వని స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు చెప్పారని, తన న్యాయవాది రాకుంటే తన విషయంలోనూ అలాగే చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. అందుకే న్యాయవాదుల సమక్షంలో విచారణ కోరామన్నారు. ఏసీబీ విచారణకు తనతో పాటు లాయర్‌ను అనుమతించలేదని ఈ విషయంపై బుధవారం కోర్టుకు వెళ్తాను. లాయర్ల సమక్షంలో విచారణ జరపాలని కోరుతున్నానని పేర్కొన్నారు. నాకు ఈ దుర్మార్గుల నుంచి చట్టపరమైన రక్షణ కల్పించాలని కోర్టును ప్రాధేయపడుతాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌లో అరపైసా అవినీతి కూడా జరగలేదన్నారు. 'తెలంగాణ కోసం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను ఆకాశమంత ఎత్తుకు తీసుకుపోయేందుకు విశ్వనగరంగా ప్రతిష్టించేందుకు ఆశించి ఈ పని చేశాం. మీలాగా ఏదో ఆశించి గూడుపుఠాణి కోసం చేయలేదు' అని కేటీఆర్ తెలిపారు. ఈవీలకు తెలంగాణను కేంద్రం చేయాలనే ఆలోచన చేశాం. మీలాగా దివాళకోరు పని చేయాల్సిన ఖర్మ లేదన్నారు. 110 శాతం చెబుతున్నా ఏ విచారణకైనా వస్తా.. కోర్టు మన్నిస్తే లాయర్లతో వస్తా అన్నారు. ఈడీ కూడా పిలిచింది.. వారి దగ్గకు కూడా పోతాను. సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నాను. దుర్మార్గుల నుంచి చట్టపరంగా రక్షణ కోరుతున్నానన్నారు. ఏసీబీ అధికారులు తన హక్కులకు భంగం కలిగేలా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి తనపై విమర్శలు చేయడాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా... కేటీఆర్ స్పందించారు. పాపం ఆయనకు కొత్తగా మంత్రి పదవి రావడంతో ఆ ఉత్సాహంతో ఆగడం లేదని ఎద్దేవా చేశారు. కొంతమంది మంత్రులు వారే న్యాయమూర్తులు అయిపోతున్నారు.. వాళ్లే శిక్షలు వేస్తున్నారు. ట్రయల్ మీడియాలో, సచివాలయంలో, మంత్రుల పేషీల్లో జరగదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మేం కోర్టుకు పోతే మీకు ఉలికిపాటు ఎందుకు..? అని ప్రశ్నించారు. ఎవరి వద్ద రియల్ ఎస్టేట్ భూములు లాక్కున్నారు, ఏయే భూములు 30 శాతం నుంచి 40 శాతం రాయించుకున్నారో అన్నీ బయటకు వస్తాయన్నారు. చివరకు న్యాయం గెలుస్తుందని వ్యాఖ్యానించారు. అణాపైసా అవినీతి జరగలేదని మరోసారి చెబుతున్నా. హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపేందుకు తీసుకున్న నిర్ణయమన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా తీర్చిదిద్దాలనేది ఆలోచన. మీ మాదిరిగా దివాలాకోరు పనులు చేయాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి అన్నారు. ఎలాంటి విచారణకు రావాలని పిలిచినా నేను వస్తాను. లాయర్లతో అనుమతిస్తే విచారణకు వెళ్తాన్నారు. ఈనెల 16న ఈడీ విచారణకు కూడా హాజరవుతానన్నారు. ఏదో జరిగిందని కొందరు శునకానందం పొందుతున్నారు. విచారణను కొనసాగించాలని చెప్పిందే తప్ప కోర్టు నాకు శిక్ష వేయలేదని పేర్కొన్నారు. సీఎం కార్యాలయం నుంచి వచ్చేవన్నీ భగవద్గీత సూక్తులు కాదని, అసెంబ్లీలో చర్చ పెట్టాలని అడిగితే పారిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలకు తనని ఎదుర్కొనే ధైర్యం లేకనే, కేసు విషయమై 4 కోట్ల ప్రజల ముందు చర్చ పెడదామంటే రాలేదని కేటీఆర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో చర్చ పెడితే రావడానికి తాను సిద్ధమని, చర్చ తర్వాత ఏసీబీ, ఈడీని పంపితే ఎదుర్కొంటానని చెప్పారు. ఎలాంటి తప్పు చేయనందున కోర్టుల్లో న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు. రైతు భరోసా గురించి మాట్లాడితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, విధ్వంసం, తప్పుదోవ, మోసం చేయడం కాంగ్రెస్ నైజమని ధ్వజమెత్తారు.

## విచారణకు 16న రండి: ఇడి నోటీసు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మాజీ మంత్రి కెటిఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈ కేసుకు సంబంధించి మంగళవారం నాడు కెటిఆర్ ఈడీ విచారణకు హాజరు కావాల్సి వుంది. అయితే ఇ దే విషయానికి సంబంధించి ఎసిబిలో నమోదైన కేసులో హైకోర్టులో తన క్వాష్ పిటిషన్ విచారణలో వున్నందున విచారణకు కొంత గడువు కావాలని ఆయన కోరడం తెలిసిందే. దీంతో కెటిఆర్ హాజరు నుంచి మినహాయింపు ఇచ్చిన ఈడీ అధికారులు మంగళవారం సాయంత్రం కెటిఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 16వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు. కాగా ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి ఈడీ అధికారులు మనీలాండరింగ్, ఫెమా చట్టం కింద కేసు నమోదు చేయ డం విదితమే. ఈడీ విచారణకు మొదట విశ్రాంత హెచ్‌ఎండిఎ అధికారి బిఎల్ఎన్ రెడ్డి, సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను ఈడీ విచారణకు రావాల్సి వు ండగా వారిద్దరు కూడా తమకు కొంత గడువు కావాలని కోరి గైర్హాజర్ అయ్యారు. దీనిపై కెటిఆర్ విచారణ తరువాత లేదా అంతకు ముందే బిఎల్ఎన్ రెడ్డి, అర్వింద్ కుమార్‌లను ఈడీ విచారించే వీలుంది.

## వారం - వర్జ్యం

తేది : 08-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
నవమి మ.2.26
అశ్వని సా.4.29
వర్జ్యం : మ.1.32-3.02
దు.ఉ.11.59-12.44
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** మీలో నిలకడ లోపించకుండా జాగ్రత్తలు తీసుకోండి. తనఖా వస్తువులను విడిపిస్తారు.

**వృషభం :** ఏది ఏమైనా చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు ఏవీ ఏర్పడవు. ధనలాభం.

**మిథునం:** కొత్త కోర్సులను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది.

**కర్కాటకం :** చతురోక్తులతో సాగే కోర్సులను అభ్యసించాలనుకునే మీ అభిలాష నెరవేరుతుంది.

**సింహం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఊహించని అవకాశాలు లాభిస్తాయి.

**కన్య :** కోర్టుకేసులు కీలకమైన మలుపు తిరుగుతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**తుల :** ప్రముఖులను కలుసుకుని ఉపలబ్ధిని పొందుతారు. ఆరోగ్యం మెరుగు అవుతుంది.

**వృశ్చికం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. అన్నివిధాలుగా ప్రోత్సాహకరంగా వుంటుంది.

**ధనుస్సు:** చేపట్టిన పనులు చాలా వరకు విజయవంతంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**మకరం:** ఆలోచనాధోరణిలో మంచి మార్పులు ఏర్పడుతాయి. వ్యాపారస్తులకు ఊరట లభిస్తుంది.

**కుంభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. శక్తికి మించి కష్టిస్తారు.

**మీనం :** అధిక ధనవ్యయం ఉన్నప్పటికీ ఉపయుక్తమైన ఖర్చులు కనబడుతున్నాయి.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


## తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..

>> పెరిగిందని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ చెప్పాలి.బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయట పడాల్సినవి చాలా ఉన్నాయన్నారు.విదేశీ కంపెనీకి వెళ్లిన డబ్బులు ఎవరి ఖాతాకు వెళ్ళాయో తేలాలన్నారు. ప్రాంతీయ పార్టీల్లో రిచేస్ట్ పార్టీ బిఆర్ఎస్ అని, అంత డబ్బు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా ...హరీష్ అక్కడ ఉంటారన్నారు.రేవంత్ రెడ్డికి... కాంగ్రెస్ ప్రభుత్వానికి.. కావాలని కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు.ఏది బయట పడినా అందులో ఆ కుటుంబం పాత్ర ఉంటుందన్నారు. ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్ లు బిఆర్ఎస్ వాళ్ల అడిగితేనే వేశాం కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా పై విచారణ వారే అడిగారు..కక్షపూరితంగా, ఉద్దేశపూరితంగా చేసింది ఏమీలేదన్నారు. సిరిసిల్లలో 2వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిందని, రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత బయట పడుతుందన్నారు.భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని,గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందన్నారు. రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల టైం పడుతుందన్నారు. సియోల్ బాంబులు పేలడం మొదలు అవుతున్నాయివిద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది...ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నన్నారు.కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోందని.ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వలేదని, కొనసాగుతుందన్నారు.

## సుప్రీంకు కెటిఆర్

>> వెంటనే రంగంలో దిగిన ఎసిబి అధికారులు ఫా ర్ములా ఈ కార్ రేసులో సహ భాగస్వామిగా వున్న గ్రీన్ కోకు సంబంధించి తెలంగాణ, ఎపిలో గల కార్యాలయాల్లో సోదాలు చేబట్టి కీలక పత్రాలు జప్తు చేశారు. కెటి ఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఫార్ములా ఈ కార్ రేసు ఉదంతంపై ఎసిబి దర్యాప్తులో తాము జోక్యం చేసుకోబోమని పేర్కొంది. ఇదే సమయంలో దీనిపై ఎసిబి విచారణ పారదర్శకంగా జరగాలని, అన్ని వివరాలు వెలుగులోకి రావాలని ఆదేశించింది. ఇ ందుకు సంబంధించి తగిన సమయాన్ని ఎసిబికి ఇస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది. ఈ కేసులో ఏం జరిగేందనేది ఎసిబి దర్యాప్తులో తేలుతుందని హైకోర్టు వ్యాఖ్యానించిం ది. ఈ కేసులో ప్రభుత్వం నుంచి ప్రైవేటు సంస్థకు బదలాయించిన 55 కోట్ల రూపాయలు ఎవరికి చేరాయనేది తేలాలని, ఇదే సమయంలో విదేశీ సంస్థకు విదేశీ కరె న్సీ రూపంలో వెళ్లిన నగదుపైనా నిగ్గు తేలాలని హైకోర్టు వెల్లడించింది. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీల వెనుక ఏం జరిగిందనేది వెలుగు చూడాలని ధర్మాసనం తె లిపింది. హెచ్‌ఎండిఎ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా నిధుల బదలాయింపు జరగడం సరైంది కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇందులో అంతిమంగా ఎవరు లబ్ది పొందారనేది వెలుగులోకి రావాలని హైకోర్టు పేర్కొంది. దీని తరువాత కెటిఆర్ తరపు న్యాయవాది ధవే తన క్లయింట్‌ను ఎసిబి కనీసం పది రోజుల పాటు అరెస్టు చేయకుండా స్టే విధించాలని హైకోర్టును కోరగా అందుకు ధర్మాసనం తిరస్కరించింది. ఈ పరిస్థితుల్లో ఇది సాధ్యం కాదని స్పష్టం చేసింది. క్వాష్ పిటిషన్





ఎసిబి సోదాలు జరిగిన హైదరాబాద్, మచిలీపట్నంలోని గ్రీన్ కో కార్యాలయాలు

హైకోర్టులో డిస్మిస్ కావడంతో పాటు అరెస్టుపై పది రోజుల స్టే కూడా లభించక పోవడంతో కెటిఆర్ తన న్యాయవాదులతో మంతనాలు జరిపి దీనిపై ఎలా ముందుకు సాగాలనే దానిపై చర్చించి చివరకు సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు కె టిఆర్ క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో ఎసిబి విచారణను వేగవంతం చేసింది. ఉదయం 10.30 గంటల సమయంలో హైకోర్టు తీర్పు వెలువడగానే 11 గంటల తరువాత ఫార్ములా ఈ కార్ కేసులో సహ భాగస్వామిగా వున్న గ్రీన్ కో కార్యాలయాలపై దాడులు చేసింది. హైదరాబాద్‌లోని మాదాపూర్ ఎపిలోని మచిలీపట్నంలో గల మరో కార్యాలయంపై ఎసిబి అధికారులు ఏకకాలంలో దాడులు చేసి కీలకమైన పత్రాలను జప్తు చేశారు. అనంతరం ఈ కేసుపై ఎలా ముందుకు సాగాలనే దానిపై ఎసిబి డిజి విజయ్ కుమార్, డైరక్టర్ డాక్టర్ తరుణ్ జోషి ఇతర అధికారులతో అత్యవసరంగా భేటీ అయ్యారు. వీరితో పాటు న్యాయ నిపుణులు కూడా ఈ భేటీలో పా ల్గొన్నారు.

చేసింది. ఈ కేసు విచారణలో తాము జోక్యం చేసుకోబోమని పేర్కొంది. ఇదే సమయంలో ఈ కేసు పై ఎసిబి అన్ని వివరాలు సేకరించి, పారదర్శకంగా విచారణ చేబట్టాలని ధర్మాసనం కోరింది. మరోవైపు పది రోజుల పాటు తన అరెస్టుపై స్టే విధించాలన్న కెటిఆర్ వి నతిని ధర్మాసనం తిరస్కరించింది. హైకోర్టు తన క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో కెటిఆర్ మంగళవారం సాయంత్రం సుప్రీం కోర్టులో దీనిని సవాల్ చేశారు. అంత కు ముందే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో కెటిఆర్ సుప్రీం కోర్టులో వెల్లడించే విషయాలపై తమ వాదనలు వి నాలని ప్రభుత్వం కోరింది. ఇంకోవైపు ఇదే కేసుకు సంబంధించి సీనియర్ ఐఎస్ అధికారి అర్వింద్ కుమార్ బుధవారం నాడు ఎసిబి విచారణకు హాజరు కానున్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుపై ఎసిబి విచారణకు వున్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ కేసును కొట్టి వేయాలని కెటిఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం ఉదయం డిస్మిస్ చేసింది. దీనిపై గత నెల 31వ తేదీన వాదనలు ముగియడం తెలిసిందే. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించగా కెటిఆర్ తరపున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్దార్థ్ ధవే వాదించారు. ఈ కేసును కొట్టివేయాలని ధవే వాదించడంతో పా టు కెటిఆర్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. అయితే దీనిని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తిప్పికొట్టారు. ఇదంతా గోల్‌మాల్ వ్యవహారమని. దీ నిపై గవర్నర్ అనుమతితో ఎసిబి అధికారులు కేసు నమోదు చేసిన విషయాన్ని చెబుతూ ఇందుకు సంబంధించిన ఆధారాలను హైకోర్టుకు సమర్పించారు. ఈ కేసులో కె టిఆర్ పాత్రపై వున్న సాక్షాలను కూడా అందించారు. కెటిఆర్ అధికారులపై ఒత్తిడి తెచ్చి కేబినెట్ అనుమతి లేకుండా 55 కోట్ల ప్రభుత్వ నిధులను ప్రైవేటు సంస్థకు బ దలాయించగా ఇందులో ఆర్‌బిఐ నుంచి అనుమతులు తీసుకోకుండా విదేశీ సంస్థకు 45 విదేశీ కరెన్సీ రూపంలో చెల్లింపులు జరిపారని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రె డ్డి వాదించారు. ఇందులో అన్ని వివరాలు వెలుగు చూడాలంటే ఎసిబి విచారణ సాగాల్సిందేనని ఆయన వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత హైకోర్టు ధర్మాసనం కెటిఆర్ క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

**నేడు ఎసిబి విచారణకు అర్వింద్ కుమార్**

ఇదిలావుండగా ఫార్ములా ఈ కార్ రేసుపై సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ బుధవారం నాడు ఎసిబి విచారణకు హాజరుకానున్నారు. బుధవారం నాడు విచారణకు రావాలని ఆయనకు ఎసిబి అధికారులు నోటీసులు ఇవ్వడం తెలిసిందే. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఆయన విచారణ కు హాజరుకానున్నారని సమాచారం. ఈకేసులో నిధుల బదలాయింపు అంతా కెటిఆర్ ఆదేశాల మేరకే జరిగిందని అర్వింద్ కుమార్ ఇదివరకే స్పష్టం చేయడం తెలిసిం దే. ఇదే విషయమై ఎసిబి అధికారులు ఆయనను ప్రశ్నించి మరింత సమాచారం సేకరించనున్నారు. బుధవారం నాడు అర్వింద్ కుమార్‌ను విచారించిన తరువాత గు రువారం నాడు కెటిఆర్‌ను ఎసిబి అధికారులు విచారించేందుకు ఏర్పాట్లు చేశారు. వాస్తవానికి సోమవారమే కెటిఆర్ ఎసిబి విచారణకు హాజరు కావాల్సి వుండగా తన వెంట న్యాయవాదిని అనుమతించక పోవడంతో ఆయన వెనుదిరిగారు. దీంతో ఎసిబి అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేసి తొమ్మిదవ తేదీన విచారణకు రావాల ని కోరారు. గురువారం నాటి విచారణకు కెటిఆర్ హాజరవుతారని హరీష్ రావు స్పష్టం చేయడం గమనార్హం. కెటిఆర్ విచారణ తరువాత చివరగా హెచ్‌ఎండిఎ

వార్త

ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

న-జార్జి ఎలియట్

# వైరస్ కలవరం!

జాగ్రత్తలు తీసుకోవడానికి భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. ఏ వైరస్ ప్రజారోగ్యంపై దాడి చేసేందుకు వస్తుందన్నా దాన్ని నియంత్రించేందుకు, నిరోధించేందుకు చర్యలు తీసుకోవాల్సిందే. ప్రభుత్వంసహా వైద్యనిపుణులు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాల్సిందే. కానీ జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏమాత్రం సమంజసంకాదు. ప్రస్తుతం చైనాలో వెలుగులోకి వచ్చిన హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమో వైరస్) భారత్‌లోకి ప్రవేశించిందనే వార్తలు కలవరపరుస్తున్నాయి. చైనా పొరుగుననే ఉన్న మరికొన్ని దేశాలకు కూడా ఇది విస్తరిస్తున్నట్లు చెబుతున్నారు. శీతలప్రాంతం ఉన్న దేశాల్లో ఈ వైరస్ ఎక్కువగా విస్తరిస్తుందని, చైనాలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినప్పటికీ వైరస్ సోకుతూనే ఉన్నది. అదే వైరస్ తాజాగా భారత్‌లోకి విస్తరించింది. గుజరాత్, కర్ణాటక, తమిళనాడుల్లో తొలికేసులు గుర్తించారు. దీంతో దేశవ్యాప్తంగా చర్చకు తెరలేపింది. అయితే దీనిపైప్రజలు ఎంతమాత్రం ఆందోళన చెందవద్దని కేంద్రప్రభుత్వం చెప్పున్నది. బెంగళూరులోని ఇద్దరు చిన్నారులకు ఈ వైరస్ సోకినట్లు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుర్తించారు. వాస్తవంగా మూడు నెలల ఆడశిశువును తొమ్మిది నెలల మగశిశువును శ్వాసకోశ సంబంధిత సమస్యలతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో హెచ్ఎంపీవీ ఉన్నట్లు సాధారణ ఆరోగ్య పరీక్షల్లో వెలుగుచూసింది. అయితేఅందులో మూడు నెలల చిన్నారి అప్పటికే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా మరొకరు కోలుకుంటున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. దేశంలో తొలి హెచ్ఎంపీవీ కేసులు ఇవేనని భారతీయ వైద్య పరిశోధనామండలి (ఐసిఎంఆర్) ప్రకటించింది. చెన్నైలో మరో ఇద్దరు శిశువులకు ఈ వైరస్ సోకినట్లు గుర్తించారు. జలుబు, జ్వరం,దగ్గు,తదితర అస్వస్థతలతో ఆస్పత్రిలో చేరినావీరికి నమూనాలు సేకరించి పరీక్షించగా బయటపడింది. ఇక రాజస్థాన్‌కు సంబంధించిన రెండు నెలల శిశువును గుజరాత్, అహ్మదాబాద్‌లో గత నెల చివరి వారంలో ఆస్పత్రిలో చేర్చగా నిన్నసోమవారం ఈవ్యాధి ఆ శిశువుకు సోకినట్లు వెలుగు చూసింది. ఈ శిశువుల కుటుంబ సభ్యులు ఎవరూ విదేశాల్లో పర్యటించిన దాఖలాలు లేవు. అయితే వీరికి ఈ వ్యాధి ఎలా? ఎక్కడ నుంచి సోకిందనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిపోతున్నది. వైద్యనిపుణులు కూడా దీనిపై ఇంకా స్పష్టమైన సమాచారం ఇవ్వలేకపోతున్నారు. అయితే ఈ వైరస్ కొత్తదేమీ కాదని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి జెపి నడ్డా సోమవారం ప్రకటించారు. పరిస్థితిని ఆరోగ్యశాఖతోపాటు ఐసీఎమ్ఆర్, ఎన్‌సీడీసీ విభాగాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయని ఆయన వివరించారు. నిజానికి ఈ వైరస్‌ను 2001లోనే గుర్తించారని చాలా యేళ్లుగా ఇది ప్రపంచవ్యాప్తంగా సోకుతూనే ఉందని, గాలి,శ్వాస ప్రక్రియద్వారా వ్యాపిస్తుందని చెప్పారు. వీరూవారు అని లేకుండా అన్ని వయస్సుల వారికి ఇది సోకుతుందన్నారు. ముఖ్యంగా శీతాకాలం, వసంత రుతువు ప్రారంభంలో వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని ఇటీవల చైనాలో పెరుగుతున్నట్లు స్పష్టం చేశారు. కానీ మనదేశంలో శ్వాసకోశ వైరస్‌ల డేటాను సంబంధిత విభాగాలు సమీక్షించగా సాధారణ వ్యాధికారక వైరస్‌లలో ఏ విధమైన పెరుగుదల లేదని స్పష్టంచేశారు. అయినా దేశంలోని ఆరోగ్యవ్యవస్థలు,నిఘా నెట్‌వర్క్‌లు అప్రమత్తంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మరొకపక్క శ్వాసకోశ సంబంధిత సీజనల్ కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామాగ్రి, పడకలు,ఇతర వసతులతో ఆస్పత్రులు సిద్ధంగా ఉన్నాయని,కేంద్రఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ ప్రకటించారు. శీతాకాలంలో తగు జాగ్రత్తలు వహించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అయితే ఈ వైరస్ గురించి సామాజిక మాధ్యమాల్లో రకరకాల వార్తలు వెలు వడుతున్నాయి. కొందరు తెలిసీతెలియని మిడిమిడిజ్ఞానం తో వైద్యులమని చెప్పుకుంటున్నా కొందరు చేస్తున్న ప్రచా రం అమాయకులను ఆందోళనకు గురిచేస్తున్నది.ముఖ్యం గా కరోనా రక్కసి విజృంభించిన కాలంలో మొదట్లో పాలకులు అంతగా శ్రద్ధతీసుకోకపోవడం వల్ల అది విస్త రించి అదుపు తప్పిపోయింది. ఆనాడు ప్రజలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఈ రంగం, ఆ రంగం అని కాదు. అన్ని రంగాలపై ఆ ప్రభావం చూపింది. కరోనాపై యుద్ధం ముగిసిన తర్వాత ఆర్థికసంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలనే ఆందోళన అందరిలోనూ నెలకొన్నది. కరోనా కూడా చైనాలోని వ్యూహాన్ నగరంలో పుట్టి చాపకింద నీరులా ప్రపంచ దేశాలకు విస్తరించింది. 2020 జనవరి 20 నాటికి ఈరక్కసి జనంపై విజృంభించడంతో ప్రపంచానికి తెలిసింది. భారత్‌కు సంబంధించి మొట్టమొదటి కేసు జనవరి చివరి వారం కేరళ రాష్ట్రంలో బయటపడింది. ఇంతటి తీవ్రత చూపుతున్నదని ఆనాడు ఊహించలేకపోయారు. మార్చి మూడోతేదీ నాటికి కానీ ఆ వ్యాధి తీవ్రత గురించి కేంద్రం గుర్తించలేకపోయింది. ఢిల్లీలో జరిగిన సమావేశం తర్వాత నుండే చర్యలు చేపట్టి ఉంటే అంత భారీగా నష్టం జరిగేది కాదని వైద్యరంగనిపుణులు ఆనాడే అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం దేశంలోకిప్రవేశించిన హెచ్ఎంపీవీ వైరస్ అంత ప్రమాదకారి కాదని వైద్యనిపుణులు పాలక పెద్దలు చెప్తున్నా కరోనా సృష్టించిన బీభత్సంతో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొందరు దళారులు,నకిలీ వైద్యులు రకరకాల ప్రచారాలు చేస్తున్నారు. వారి బారినపడి అటు ఆరోగ్యంగా, ఇటు ఆర్థికంగా నష్టపోకుండా కాపాడడమేకాక ప్రభుత్వంలోని వైద్యరంగానికి మౌలిక వసతుల

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.



ఆస్కార్‌వైల్డ్

పది రూపాయల ఆదాయానికి వందరూపాయలు ఖర్చు చేస్తే జీవితాంతం కష్టాలు తప్పవు.



బెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



## బాధ్యతను విస్మరిస్తున్నారు

ప్రతిపక్ష నాయకుడు తప్పనిసరిగా చట్టసభల సమావేశాలకు హాజరై చర్చల్లో పాల్గొనాలి. ప్రభుత్వ వైఫల్యాలను నిలదీయాలి. ప్రజాసమస్యలను సభదృష్టికి తీసుకురావాలి.సభలో ఎలానడుచుకోవాలో తమ పార్టీసభ్యులకే దిశానిర్దేశం చేయాలి. సభవెలుపల కూడా ప్రజలతో మమేకం అవుతూవారి సాధకబాధలు తెలుసుకోవాలి. వారికే కష్టం వచ్చినా ఆదుకునేలా ఉండాలి. అంతేకాని అధికారం పోగానే డీలా పడిపోయి శాసనసభ మొహం చూడకుండా ప్రజలను పట్టించుకోకుండా ఒక్కమాట మాట్లాడకుండా మౌనంగాఉండకూడదు.గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారెవ్వరు ఇలా లేరు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## సినిమా హీరోలు దేవుళ్లుకాదు

దైవ నామస్మరణ చేసినా గుడికి వెళ్లి ప్రదక్షిణాలు చేసినా పుణ్యం వస్తుంది.గుడిప్రాంగణంలో ప్రాణంవిడిస్తే మోక్షం లభిస్తుంది. అదే సినిమా హీరోలపై వ్యామోహంతో వారి సినిమాని మొదటిరోజే చూడాలని థియేటర్‌కి వెళితే అక్కడ గాయపడవచ్చు ప్రాణాలు పోవచ్చు. ఇప్పుడే కాదు దశాబ్దాల క్రితం కూడా తమ అభిమాన హీరో నటించిన సినిమా మొదటి రోజే చూడాలని థియేటర్‌కి వెళ్లి అక్కడ జరిగిన తొక్కిసలాటలో గాయపడినవారు ప్రాణాలు పోగొట్టుకున్న అభిమానులున్నారు. అంతేకాదు ఇద్దరు అగ్రహీరోలఅభిమానుల మధ్యతరచూగొడవలు జరుగుతుండేవి.

- మిథునం, హైదరాబాద్

## పాఠాలు నేర్చుకోవాలి

మొక్కవోని క్రమశిక్షణ, పట్టినపట్టును విడవకుండా ఉండడం, సినీ నటునిగా తనకు వచ్చిన పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, ఆ పాత్ర పోషణలో గొప్ప ఏకాగ్రతతో నడుచుకోవడం, నటునిగా,దర్శకునిగా ప్రయోగాలకు వెరవకపోవడం, నమ్మిన దానిని చివరికంతా ఆచరించడం, సామాజిక స్పృహను కలిగివుండడం, తనకు ఎంతో ఇచ్చిన సమాజానికి తనవంతుగా కొంతయినా చెల్లు వేయడానికి రాజకీయాలలోకి అడుగు పెట్టి పేద ప్రజలకు సేవ చేయడంఇవి తెలుగువారి ఆరాధ్యనటుడు,ఇదివరకటి అవిభాజ్యఆంధ్రప్రదేశ్‌కు మూడుసార్లుముఖ్యమంత్రి యన్.టి. రామారావు నుండి ఈ తరం నేర్చుకోవలసిన పాఠాలు.

-దిలీప్, మియాపూర్, హైదరాబాద్

## అంబేద్కర్ ఆత్మ క్షోభిస్తుంది

చట్టసభల్లో ఎలా ఉండకూడదో అలాఉంటున్నారు. ఏం చేయాలో అది చేయడంలేదు.సమావేశాలు ఎప్పుడూ జరిగినా సభ్యుల తీరుఇలానే ఉంటోంది. రాజ్యాంగంఏర్పడి 75 సంవత్సరాలు నిండిన శుభ సందర్భంలోనైనా వీరు సంయమనం పాటించలేదు. సభా మర్యాదను కాపాడలేదు. దేశ సమస్యలను ప్రస్తావించలేదు. ఇవేమీ చేయకుండా దశాబ్దాల క్రితం మరణించిన అంబేద్కర్ పేరును చర్చలోకి తెచ్చారు. ఆయన గురించి అవమానకరంగా మాట్లాడారు. ఇది చాలక నెహ్రూనే అంబేద్కర్‌ను అవమానించారని కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ అంటే గౌరవం లేదని వితండవాదం చేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## మానవాళి పై మరో వైరస్ ముప్పా?

ఐదేళ్లక్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ నీలినీడలు నేటికీ వెంటాడుతున్న తరుణంలో చైనా లో మరో ప్రాణాంతక వైరస్‌హ్యూమన్ మెటా న్యూమోవైరస్ (హెచ్.ఎం.పివీ) వణికిస్తోందంటూ ప్రచారం సాగుతోంది. ఇది కోవిడ్19 తరహా తీవ్ర ప్రాణాంతకమా లేక సాధారణ వ్యాధేనా అన్నది ఇంకా తేలక ముందే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు మాత్రం భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇది ఒక్క సారిగా ప్రపంచాన్ని చీకట్లోకి నెట్టేస్తున్నది. వ్యాధివ్యాప్తి చెందడం కన్నా దానిపై వదంతులు వ్యాప్తిచెందడమే చాలా గగుర్పాటు కలిగిస్తోంది. ఈ వైరస్ భాధితుల్లో సాధారణ జలుబు లక్షణాలే ఉంటాయి. జలుబు, దగ్గు, జ్వరం, ముక్కు నుంచి స్రావాలు కారడం, గొంతునొప్పి, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలు గోచరిస్తాయి అంటున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## ప్రైవేట్ బాటపడుతున్న విద్యాసంస్థలు

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేట్ బాటపట్టించడమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తుండడం బాధాకరం. సర్కారు పాఠశాలలు, ఇంటర్ కళాశాలల్లో ప్రమాణాలు క్షీణించేలా చేసి వాటిలో చదువుతున్న పిల్లలను ప్రైవేట్ బాట పట్టించడమే ధ్యేయంగా ప్రణాళిక రూపొందించి అమలు చేస్తోంది. ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాల్సింది పోయి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కొత్తగా దాదాపు 80 ప్రైవేటు,కార్పొరేట్ కాలేజీల ఏర్పాటుకు అనుమతులివ్వడం విద్యను ప్రైవేట్‌బాట పట్టించడమే ప్రభుత్వ లక్ష్యంగా వుంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళంజిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# పరీక్షలు శిక్ష కాదు.. జీవితంలో భాగమే!

**ఇతర పిల్లలతో పోల్చడం మానే యండి. ప్రేరణాత్మక వాతావరణం కల్పించండి. మార్కులు అతిగా రావాలని ఇబ్బందిపెట్టకండి.ఉత్తమ పుస్తకాలు,చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత,ఏకాగ్రత పెంచేసౌకర్యాల కల్పన చేయడం మరువరాదు. మన పిల్లల శక్తి సామర్థ్యా లను తెలుసుకొని వారికి మార్గనిర్దేశనం చేయండి. పరీక్షలు అంటే బ్రహ్మ విద్య కాదని, నీ జ్ఞాపకశక్తికి ఒక పరీక్ష అని, దానితోనే జీవితం ముడిపడి ఉందనే భావనలనుచెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసుకోవాలి. పరీక్షలే జీవితంకాదని, జీవితంలో పరీక్షలు ఒక చిన్న భాగమని పిల్లలకు ధైర్యం నూరి పోద్దాం, వారి ఎదుగుదలకు మన అవసర చేయూతను అందిద్దాం.**

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మార్చి, ఫిబ్రవరి మాసాలు భారత్‌లో వార్షిక పరీక్షల సీజన్‌గా పరిగణించబడుతున్నది. విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యాలు మార్కులు, ర్యాం కులవేటలో తమతమ కృషిని కొనసాగిస్తారు. పరీక్ష అంటేనే ఒక రకమైన ఒత్తిడి పెరుగుతుంది. మంచిఫలితాలు సాధిం చాలనే ఆశావహ మానసిక ఒత్తిడి లేదా పాజిటివ్ స్ట్రెస్ ఉన్న యువత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందుతారు. పరీక్షలకు తయారు అవుతున్న విద్యార్థులు అతిగా ఆలోచి స్తూ, ఏమవుతుందో అనే అనవసర ఆందోళనలు, తీవ్రమైన నెగిటివ్ ఒత్తిడులు పరీక్షల్లో ఫలితాలను తారుమారు చేస్తాయని తెలుసుకోవాలి. విద్యార్థులపై తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రభావం కూడా పరీక్షల ఒత్తి డిని పెంచుతుందని గమనించాలి. పరీక్షల్లో తాహత్తుకు మించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్న యువతలో 'పరీక్షల ఆందోళన' తార స్థాయికి చేరి ఫలితాలను మరింత ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. గత పరీక్షల్లో పొందిన మార్కులు లేదా ర్యాంకుల కన్న కొంతైనా మెరుగైన ఫలితాలను సాధించాలనే ఆచరణ యోగ్య లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. మన శక్తిసామర్థ్యాల కు మించి మార్కులు లేదా ర్యాంకులు రావాలని ఆశపడడం వల్ల మన చదువులపై ప్రతికూల ప్రభావాలుపడడంతోపాటు గతంకన్నతక్కు వస్థాయిలో ఫలితాలు వస్తాయి. పరీక్షలంటే అనవసర ఆందోళనలు మన శారీరక, భావోద్వేగ ప్రతికూల తలకు దారితీస్తాయి. ముఖ్యంగా తల్లితండ్రులు, ఉపాధ్యా యులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురికావడం సాధారణం గా జరుగుతుంది. ప్రతికూల ఒత్తిడి పెరిగిన యువతలో ఏకాగ్రత సడలడం, ఆందోళనలు పెరిగి ఎక్కువ సమయం చదవకపోవడం జరుగుతుంది. పరీక్షలంటే భయం పెరిగిన యువతలో శారీరకంగా అతిగా చెమటలు పట్టడం, వాంతు లు, జీర్ణసంబంధ సమస్యలు, గుండెవేగం పెరగడం, శ్వాస మందగించడం, తలనొప్పి, కోపం పెరగడం, అధికబిపీ, ప్రతికూల ఆలోచ నలు వెంటాడడం, భయం దాడి (పానిక్ అటాక్) లాంటి అవలక్షణాలు కనిపిస్తాయి. భావోద్వేగ ఆందోళనవల్ల అభద్రతా భావం, తనశక్తిమీద నమ్మకం తగ్గడం, నిస్సహాయ స్థితి, ఏదోతెలియని లోపంవెంటాడడం, ప్రతికూలస్వయం భావనలు, అనవసర ఆలోచనలువెంటాడడం, నిరాశ నిస్పృహలు మేలుకొనడం లాంటి మానసిక ప్రతికూల లక్షణాలు బయటపడతాయి. వీటికి తోడుగా ఏకాగ్రతకు భంగం కలగడం, చంచలత్వం, వాయిదా వేసే ప్రవృత్తి పెరగడం, ఇతర సహచరులతో అనవసరంగా పోల్చుకోవ డం, నిద్రలేమి సమస్యలు ఉత్పన్నం కావడం సాధారణంగా కనిపిస్తుంది. రాబోయే పరీక్షలకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకొని చదవడం ప్రారంభించాలి. పరీక్షా ఫలితాల పట్ల అనవసర ఆలోచనలు మన ఏకాగ్రతను మింగేస్తాయి. సబ్జెక్టుల వారీగా ప్రణాళికలు రాసుకొని ప్రాధాన్యతాక్రమంలో చదవడం మంచిది. చదివిన పాఠాలు ఎంతవరకు గుర్తు ఉన్నాయో తెలుసుకోవడానికి స్వయం పరీక్షలు రాయాలి. చదువుతున్న సమయంలో గంట లేదా రెండు గంటలకు ఒకసారి స్వల్ప విరామం తీసుకోవడం, దీర్ఘశ్వాసలు తీసుకోవడం ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. గత పరీక్షలో పొందిన మార్కుల కన్న ఎక్కువ రావాలనే లక్ష్యాలు మంచి ఫలితాలను ఇస్తాయి. నిన్నటి కన్న నేడు మెరుగైతే మనం ప్రగతి బాటన



నడిపినట్లే అని నమ్మాలి. మన మీద మనకు నమ్మకం ఉండాలి.మనం చదివే చదువు పై అనవసర ప్రతికూల ఆలోచనలకు స్వస్తిపలకాలి. నా శక్తి వంచన మేరకు చదువుతున్నాను, నేను మంచి ఫలితాలను సాధించగలను, నేను అనుకున్న ఫలితాలు పొందకపోయినా రానున్న పరీక్షల్లో మెరుగుపరుచుకోగలను లాంటి ఆత్మవిశ్వా సాన్ని పెంచే ఆశావహ ఆలోచనలు మన ప్రతిభను పెంచుతాయి.దినచర్యను నిర్ణయించుకొని, మధ్యమధ్య పాలులేదా టీ లాంటివని తాగుతూ మానసిక ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి. చదవడాన్ని వాయిదా వేయవద్దు. మధ్య మధ్య ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలి. చదువుతున్న పాఠంలోని ముఖ్యఅంశాలను అండర్‌లైన్ చేసుకోవడం మంచిది. గ్రాఫ్‌లు, లెక్కలు,డయాగ్రామ్స్, సూత్రాలు, సమీకరణాలు లాంటి అంశాలను చదివే సందర్భంలో రాసుకుంటూ చదవడం మంచిది. ఒకసారి రాస్తే పదిసార్లు చదివినట్లే అని తెలుసుకోవాలి. కఠినమైన అంశాలంటూ పక్కన పెట్టడం మంచిది కాదు. ప్రతిరోజు కొన్ని నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించండి. అవసరమని భావించినప్పుడు మీకు ఇష్టమైన టీచర్ లేదా సలహాదారుతో మాట్లాడండి. చక్కెరలు అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండండి. పరీక్ష రోజున కనీసం 15 నుంచి 30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి చేరే విధంగా ప్రణాళిక వేసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు అతిగా తినడం మంచిది కాదు. ప్రోటీన్లు అధికంగా ఉన్న నట్స్,గింజలు, చేపలు లాంటి ఆహారం పరిమితంగా తీసుకోండి. అవసరమనించినప్పుడు కొద్దిపాటి నీరు తాగండి. పరీక్షకు ముందురోజు సమయానికి నిద్రపోవాలి. సమయానికి చేరలేమేమో అనే ఆందోళనలు మన ఏకాగ్రతకు భంగం కలిగిస్తాయి.పరీక్ష హాలుకు తీసుకుపోవలసిన హాల్ టికెట్, పెన్నులు, పెన్సిల్‌లు, ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష హాల్‌లోకి అనుమతించరని గుర్తుంచుకోవాలి. పరీక్ష హాల్‌లో ఒత్తిడిపెరిగినట్లు అనిపిస్తే ఒకటి రెండు నిమిషాలు కళ్లు మూసుకొని,నిశ్శబ్దం పాటించి, దీర్ఘశ్వాసలుకొన్ని తీసుకొని వదలడం చేసిన తర్వాత మళ్లీ రాయడం మొదలుపెట్టండి. పరీక్షలో సమాధానాలు రాస్తున్నపుడు సమయపాలన పాటించండి. చివరి నిమిషాల్లో ఆందోళనలు పెరిగే పనులు చేయవద్దు. పరీక్షల్లో రాసేటప్పుడు ఇతరసహచరుల వైపు చూడవద్దు. మార్కులను బట్టి ఏప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో నిర్ణయించుకోండి. కనీసం 10 నుంచి 15 నిమిషాల ముందు రాయడం పూర్తిచేసి, ఏం రాసామో, ఎలా రాసామో పేపర్‌ను తిరగేసి పరిశీలించండి. ఒకటి రెండు చిన్నప్రశ్నలకు సమాధానాలు సరిగ్గా రాయకపోయినా దాని గురించి అనవసర ఆందోళన చెందితే రాబోయే పరీక్షలపై దాని ప్రతికూల ప్రభావం పడుతుందని మరువరాదు. నీపై నీకు నియంత్రణ ఉండే విధంగా చూసుకోవాలి. పరీక్ష పూర్తి అయినతర్వాత ఎలా రాసామో అంచనా వేయవచ్చుగాని, అతిగా దాని గూర్చి ఆలోచించవద్దు. పరీక్షల పట్ల ఆశావహ ఆలోచనలు మెరుగైన ఫలితాలను అందిస్తాయని, నేను మంచిగా రాయగలను, ఉత్తమ ఫలితాలను సాధించగలనూ అనే ఆలోచనలు మన ప్రతిభకు ఊతంఇస్తాయి. శక్తి వంచన మేరకు కృషిచేయడం, పరీక్షలను చక్కగారాయడం, ఫలితాల పట్ల ముందే అతిగా ఆశలుపెట్టుకోవడం మానండి. ఆత్మవిశ్వాసం పెంచేవిధంగా మన మీద మనకు నమ్మకం కలిగి ఉండాలి. తల్లితండ్రులు పిల్లలను అనవసర ఆందోళనలకు గురి చేయవద్దు. శక్తికి మించిన భారాన్ని మోపవద్దు. సమతుల ఆహారం ఇవ్వండి.ఇతర పిల్లలతో పోల్చడం మానేయండి. ప్రేరణాత్మక వాతావరణం కల్పించండి. మార్కులు అతిగా రావాలని ఇబ్బందిపెట్టకండి.ఉత్తమ పుస్తకాలు,చదివే వాతావరణం, కుటుంబ ప్రశాంతత,ఏకాగ్రత పెంచేసౌకర్యాల కల్పన చేయడం మరువరాదు. మన పిల్లల శక్తి సామర్థ్యాలను తెలుసుకొని వారికి మార్గనిర్దేశనం చేయండి. పరీక్షలు అంటే బ్రహ్మ విద్య కాదని, నీ జ్ఞాపకశక్తికి ఒక పరీక్ష అని, దానితోనే జీవితం ముడిపడి ఉందనే భావనలనుచెరిపేస్తూ, జీవితాంతం ఒకదాని తర్వాత మరొక పరీక్ష ఉంటుందని తెలుసుకోవాలి. పరీక్షలే జీవితంకాదని, జీవితంలో పరీక్షలు

# నిరుద్యోగుల సమస్యలు తీర్చలేరా?

శ్రవణ్ కుమార్ నల్ల

మన దేశంలో మిగతా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, నీళ్లు,నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువు వస్తదని, గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్క చేయకుండా, ప్రాణాలని పనంగా పెడితే ఆ త్యాగల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రము ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి,అది వారి హక్కు కూడా.కానీ ఈ పదేళ్లలో సొంత రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, అసంతృప్తినీ, ఆందోళలనీ ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. ప్రజాప్రభుత్వం ఉద్యోగాల భర్తీనీ అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి, ఉద్యోగాల భర్తీవైపు అడుగులు పడాలని నిరుద్యోగులు ప్రజాప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో నిరుద్యోగులదే కీ రోల్ అని ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కూడా ప్రభుత్వం గుర్తించడం నిజంగా గొప్ప విషయం. ఇది నిరుద్యోగుల గౌరవాన్ని పెంచింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పదే పదే మాది నిరుద్యోగుల ప్రభుత్వంఅని, మా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన 2లక్షల ఉద్యోగాలు,జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం.పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగా జాబ్ క్యాలెండరు అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి. టీజీపిఎస్సీ ఛైర్మన్ పదవీ కాలం పూర్తి కాకముందే కొత్త ఛైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం. కోచింగ్ సెంటర్ల దోపిడీ నుండి గ్రామీణ పేద విద్యార్థలకి విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తాం అని ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లని ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందించడంతో పాటు వసతి సౌకర్యం కల్పించాలి. యేండ్ల కేండ్లు ఉద్యోగాల భర్తీ జరగకుండా, ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ కోర్ట్ మెట్లు ఎక్కకుండా, ఎటువంటి పొరపాట్లు లేకుండా, స్పష్టంగా జాబ్ క్యాలెండరులో పెట్టిన తేదీల ప్రకారం వేగంగా ఉద్యోగాలని భర్తీ చేయాలి. అదేవిధంగా నిరుద్యోగులకి ఇచ్చినమాట ప్రకారం నిరుద్యోగభృతి 4000 రూపాయలని వెంటనే ప్రభుత్వం అందివ్వాలి. అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడిబెట్టడం న్యాయమేనా? నిరుద్యోగులంటే అంత చిన్నచూపా, అవమానకారంగా అప్పులతో నిరుద్యోగుల జీవితాలని తీసిపడేయడం ఇది ఏ విధంగా ప్రజా ప్రభుత్వ గౌరవాన్ని పెంచుతుంది. ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే, అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు పోరాడారు కదా, కొట్లాడారు కదా? అప్పుడు మీరు అప్పులుతో ఉద్యోగాలని ఏందుకు ముడిపెట్టలేదు? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీ చేయాలి. ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, ఖాళీ అయ్యే ముందు రోజు వరకే ఆ ఉద్యోగం భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఉంటాయి కాబట్టి ప్రభుత్వం ప్రయివేట్ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి. తెలంగాణ బిడ్డలకి ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు ప్రభుత్వం రాయితీలని, ప్రోత్సహాకాలని అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే నియామకాల కోసం కాబట్టి, ప్రయివేటు ఉద్యోగాలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకి దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి. పరిశ్రమలకి కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి పరిశ్రమలకి అవసరమయినా సాంకేతిక నైపుణ్యాలని ప్రభుత్వమే అందివ్వాలి. పరిశ్రమలు కోరుకుంటున్న, పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్య వ్యవస్థని మార్చాలి. అదేవిధంగా బిజినెస్ చేసుకునేందుకు తెలంగాణ బిడ్డలకి ఉదారంగా రుణలని ప్రభుత్వం అందించినప్పుడే కొలువుల తెలంగాణ అవతరిస్తుంది.

# సవాళ్ల ఊబిలో వస్త్ర పరిశ్రమ

డా. సునీల్ కుమార్ పోతన

ప్రపంచ, స్థానిక ఆర్థిక రంగాల వృద్ధికి వస్త్ర ఉత్పత్తి రంగం ముఖ్యమైనది. లక్షల కొద్దీ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అధిక ఆదాయాన్ని కలిగిన రంగంగా గుర్తింపుఉంది. సాంకేతిక పురోగతులు,వాతావరణ మార్పులు, మారుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలతోసహా అనేక సవాళ్లను వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటోంది. ఆర్థిక వృద్ధి, ఉపాధికి గణనీయంగా వస్త్ర పరిశ్రమ దోహదపడుతుంది. సామాజిక, పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి వస్త్రపరిశ్రమ సంస్థలపై ఒత్తిడి పెరుగుతోంది. పారిశ్రామిక వ్యూహాలు, విధానాలు, సమ్మిళిత పద్ధతిలో అభివృద్ధి చేసినప్పుడు పెట్టుబడులు పెరుగుతాయి. పని పరిస్థితులు, నైపుణ్యాలు, పర్యావరణ పరిరక్షణ, మానవ, శ్రామిక హక్కుల సాక్షాత్కారాన్ని అభివృద్ధి చేస్తే కొత్త ఆవిష్కరణలను అందుబాటులోకి వస్తాయి. వస్త్రరంగం సమస్యల పరిష్కారానికి సభ్యుల సహకారంతో ప్రపంచ టెక్స్‌టైల్స్ విధానం రూపొందించేందుకు ఐక్యరాజ్య సమితి ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం (యూఎన్ఈపి) ముందుకు వచ్చింది. ప్రతికూల పర్యావరణ ప్రభావాలను ఎదుర్కోవడానికి వనరుల సామర్థ్య వినియోగంలో వృత్తాకార సూత్రాలతో రూపొందించిన విధానాలను అమలు చేయాలి. ఇవి పరిశ్రమకు ఆర్థికంగా లాభదాయకంగా, వినియోగదారులకు తగినంత ఆకర్షణీయంగా ఉండాలి. వినియోగం, ఉత్పత్తిని సమతుల్యం చేయడానికి స్థిరమైన మార్గాలను కనుగొనాలి. మన దైనందిన జీవితంలో వస్త్ర పరిశ్రమ ఇమిడిపోయింది. మానవ సంక్షేమానికి అవసరమైన ఉత్పత్తులను అందిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రపంచంలోని రెండు శాతం నుంచి ఎనిమిది శాతం కర్బన ఉద్గారాలను వస్త్ర పరిశ్రమ రంగం విడుదల చేస్తోంది. మహాసముద్రాలలో తొమ్మిది శాతం మైక్రోప్లాస్టిక్ కాలుష్యానికి బాధ్యత వహిస్తుంది. బట్టలకు రంగువేసే సమయంలో స్థానిక జలమార్గాలలోకి ప్రమాదకర రసాయనాలను విడుదల చేస్తోంది. జీవవైవిధ్యం, పర్యావరణ వ్యవస్థ నాణ్యతపై ఇది ప్రభావం చూపుతోంది. బట్ట రూపకల్పన, ఫైబర్, ఫాబ్రిక్, వస్త్ర ఉత్పత్తి దశలలో వెలువడే కాలుష్యం, వ్యర్థాల నిర్వహణకు సమగ్ర సమన్వయ విధానం అవసరం. రీసేల్, రెంటల్, రిపేర్, రీమేకింగ్ వస్త్ర వ్యాపార నమూనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 700 బిలియన్ల అమెరికా డాలర్లను పొదుపు చేయవచ్చు. జీవవైవిధ్య అనుకూల విధానాలను అనుసరిస్తే ప్రమాదకర రసాయన వినియోగంతో సహా కాలుష్య ప్రభావాలను తగ్గించవచ్చు. సంవత్సరానికి 215 ట్రిలియన్ లీటర్ల నీటిని వస్త్ర పరిశ్రమ వినియోగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తోంది. వారిలో చాలామంది మహిళలున్నారు. సామాజిక, పర్యావరణ అభివృద్ధి సూచిక



లపై ఫ్యాషన్ రంగంలోని నిలకడలేని పద్ధతులు ప్రభావాలను చూపుతాయి. మార్కెట్‌లో దాదాపు 30శాతం వస్త్రాలు ఎప్పుడూ అమ్ముడుపోవు. సెకండ్ హ్యాండ్ మార్కెట్లోకి తిరిగి ప్రవేశపెట్టడానికి ఒక మార్గాన్ని కనుగొనగలిగితే లేదా మార్కెట్లో ఉంచిన వస్త్రాల మొత్తాన్ని కూడా తగ్గించగలిగితే, అది తక్కువ ప్రాథమిక వనరుల వినియోగానికి కూడాదోహదం చేస్తుంది. ప్రస్తుతం వృధావస్త్రాలలో 15శాతంమాత్రమే రీసైక్లింగ్ కోసం సేకరిస్తున్నారు. వాటిలో కేవలం ఒకశాతం మాత్రమే కొత్త దుస్తులలో రీసైకిల్ చేయబడుతున్నాయి. భారతదేశ జాతీయ స్థూల ఉత్పత్తిలో రెండుశాతం, ప్రపంచ వాణిజ్యంలో నాలుగుశాతం వాటాను భారత వస్త్ర పరిశ్రమ కలిగి ఉంది. వినియోగదారుల నుండి పెరుగుతున్న డిమాండ్‌తో 2030 నాటికి భారతదేశంలో వస్త్రఉత్పత్తి 7.2 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనా. ముడి పదార్థాల సరఫరాలో కొరత. కాలుష్య సమస్యల కారణంగా చైనా, యూరప్‌లోని కొన్ని యూనిట్లు మూసివేయబడ్డాయి. దీని కారణంగా ఇతర అంశాలు ముడి పదార్థాలను ప్రభావితం చేస్తున్నాయి. అనూహ్య మార్కెట్ పరిస్థితులు, వాతావరణం, విధానాలు మొదలైనవి ముడిసరుకు ఖర్చులు పెరగడానికి దారితీస్తున్నాయి. భారతదేశంలోని వస్త్ర పరిశ్రమలో మౌలిక సదుపాయాలు తక్కువ ఉన్నాయి. ఇతర ఆసియా దేశాల కంటే వెనుకబడి ఉంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ స్థాయిల్లో మారుతున్న ప్రభుత్వ విధానాలు, వడ్డీ రేట్లు, కార్మికుల జీతాలను పెంచడం వంటివి వస్త్ర పరిశ్రమలో పెను సవాళ్లుగా మారాయి. భారతదేశంలో బెంగళూరు, ముంబై, తిరుపూర్, న్యూఢిల్లీ వంటిప్రదేశాలలో వస్త్ర పరిశ్రమల కేంద్రాలున్నాయి. తక్కువ ధరతో సహేతుకమైనమంచి నాణ్యతతో ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. సాంకేతికత ఉపయోగంలో భారతీయ వస్త్ర పరిశ్రమ వెనుకబడి ఉంది. భారతదేశంలోని వస్త్రపరిశ్రమ విధానం, ప్రణాళిక, అభివృద్ధి, ఎగుమతి, నియంత్రణ మారాలి. అత్యంత పోటీతత్వ ఎగుమతి మార్కెట్‌లో గ్లోబల్ స్టాండర్డ్స్‌నుఅందుకోవడంలో భారతదేశం విఫలమవుతోంది.చైనా, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాలు తక్కువ ధరల వస్త్ర మార్కెట్‌లో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన పోటీని ఇస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా తయారు చేయబడిన అన్ని రసాయనాలలో, సుమారు 25 శాతం వస్త్రాలలో, వస్త్ర పరిశ్రమలోనే ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలోని 42శాతం వస్త్ర రసాయనాలను చైనా ఉపయోగిస్తుంది. రసాయనాలతో టెక్స్‌టైల్ పరిశ్రమలోని కార్మికులు పలు రకాల క్యాన్సర్‌ల బారిన పడుతున్నారు. మెదడు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్‌తోపాటు చర్మానికి, ఇతర తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలకు దారితీస్తుంది. వస్త్రాల నుండి మైక్రోప్లాస్టిక్‌లలో ఎక్కువ భాగం మొదటి కొన్ని వాష్‌ల సమయంలో విడుదలవుతాయి. సింథటిక్ ఉత్పత్తులను కడగడం వల్ల ప్రతి సంవత్సరం సముద్రాల అడుగున అర మిలియన్ టన్నుల కంటే ఎక్కువ మైక్రోప్లాస్టిక్‌లు పేరుకుపోతున్నాయి. కొత్త వ్యూహాలలో వస్త్రాలు అద్దెకు ఇవ్వడానికి కొత్త వ్యాపార నమూనాలను అభివృద్ధిచేయాలి. తిరిగి ఉపయోగించడం,రీసైక్లింగ్‌ను సులభతరం చేసే విధంగా ఉత్పత్తులను రూపొందించాలి. ఎక్కువ కాలం ఉండే మంచి నాణ్యత గల దుస్తులను కొనుగోలు చేసేలా వినియోగదారులను ఒప్పించాలి.

## కెనడా ప్రధాని రేసులో

# ఇద్దరు భారత సంతతి నేతలు!



**టొరంటో, జనవరి 7:** కెనడాలో రాజకీయం వేడెక్కింది. ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామాచేస్తున్నట్లుప్రకటించిన తర్వాత లిబరల్‌పార్టీ నాయకత్వం ఇపుడు కొత్తప్రధాని రేసులో నేతలపేర్లనుపరిశీలిస్తోంది. అలాగే లిబరల్‌పార్టీ అధ్యక్షపదవికి కూడా తాను రాజీనామాచేస్తున్నట్లు ట్రూడో ప్రకటించారు. ఈరేసులు ప్రస్తుతం ఇద్దరు భారతసంతతి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. కొత్తనేతలను పార్టీ ఎన్నుకున్న తర్వాత పార్టీ అధ్యక్షపదవికి, ప్రధాని పదవికి రాజీనామాచేయాలని అనుకుంటున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఆయన సానంలో తదుపరి నాయకుడిని ఎన్నుకునే పనిలో పార్టీ నిమగ్నం అయింది. ఈ క్రమంలో ప్రధాని రేసులో లిబరల్‌పార్టీ నాయకులు క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీబ్లాంక్, మెలనీ జోలి, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీక్లార్క్‌తో పాటు భారత సంతతి ఎంపిలు అనిత ఆనంద్, జార్జ్‌చాహల్‌పేర్లు వినిపిస్తున్నాయి. తమిళ పంజాబీ మూలాలున్న 57 ఏళ్ల అనితా ఆనంద్ ఆక్స్‌ఫర్డ్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. 2019లో ఓక్‌విల్లేనుంచి ఎంపిగా ఎన్నికైన వెంటనే ట్రూడో క్యాబినెట్‌లో చోటు సాధించారు. 2019నుంచి 2021 వరకూ ప్రజాసేవల మంత్రిగా పనిచేసారు. ఆ తర్వాత రెండేళ్లపాటు రక్షణమంత్రిగాను పనిచేసారు. ఆమె రక్షణ మంత్రిగా ఉన్న సమయంలోనే ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజిని ప్రకటించారు. గతనెలలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత రవాణా అంతర్గత వాణిజ్య వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు అందుకున్నారు. అనిత తండ్రి తమిళ నాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబీ మూలాలున్నవారు. అలాగే భారత సంతతికి చెందిన జార్జి చాహల్ ప్రస్తుతం హౌస్‌ఆఫ్ కామన్స్ సభ్యుడిగా ఉన్నారు. సహజవనరులపై ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీకి ఆయనే నాయకత్వం వహించారు. సిక్కుల కాకస్‌కు అధ్యక్షుడిగా ఉన్నారు. చాహల్‌ను లిబరల్‌పార్టీ లెజిస్లేటివ్‌కాకస్ తాత్కాలికనేతగా నియమించింది. దీనితో ఆయన పార్టీనాయకుడిగా గెలిచినా ప్రధాని పదవి ఆధిరోంచేందుకు వీలుండదు. మరి వీరందరిలో లిబరల్‌పార్టీ ఎవరిని నేతగా ఎన్నుకుంటుందనేది ఉత్కంఠగా మారుతోంది.

## ప్రశాంత్‌కిశోర్ ఆసుపత్రికి తరలింపు



**పాట్నా, జనవరి 7:** బీహార్ పబ్లిక్‌సర్వీస్ వ్యవహారంలో ఎన్నికల వ్యూహకర్త జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేసి అదుపులోకి తీసుకున్న తర్వాత ఆయన్ను షరతులులేని బెయిల్‌పై విడుదలచేసారు. నాలుగురోజులపాటు నిరాహారదీక్ష చేయడంతో ప్రశాంత్‌కిశోర్ ఆరోగ్యంక్షీణించిందని ఆయన్ను పాట్నాలోని ఆసుపత్రికి తరలించినట్లు ఆరోగ్య,పోలీస్ శాఖలుప్రకటించాయి. బిపిఎస్‌సి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆపరీక్షలను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ ప్రశాంత్‌కిశోర్ జనవరి 2నగాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్షచేపట్టారు. గత రెండు వారాలుగా బిపిఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వంలో కదలికరాలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దుచేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. ప్రశాంత్‌కిశోర్ చట్టవిరుద్ధంగా నిరసన చేపట్టారని ఆరోపిస్తూ పోలీసులు ఆయన్ను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరిచారు. మళ్లీ ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతోప్రశాంత్ తిరసనకరించారు. దీనితో ఆయన్ను బ్యూరో సెంట్రల్ జైలుకు తరలించారు. తర్వాత కోర్టు షరతులులేని బెయిల్‌మంజూరు చేయడంతో సోమవారం రాత్రి జైలునుంచి విడుదలయ్యారు. దీక్షను భగ్నం చేసిన తర్వాత ఎక్కడికి తీసుకెళుతున్నారన్న సమాచారం పోలీసులు తనకు చెప్పలేదని ప్రశాంత్‌కిశోర్ ఆరోపించారు. ఉదయం 5నుంచి 11 గంటలవరకూ పోలీస్ వాహనంలోనే కూర్చోబెట్టి వివిధప్రాంతాలకు తీసుకెళ్లారన్నారు. సరైన పత్రాలు లేకుండానే తనను కోర్టునుంచి పోలీసులు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తనను జైలుకు కూడా తీసుకెళ్లలేదని పేర్కొనడం గమనార్హం.

# భారత్ ఆర్థికవృద్ధి 6.4% మాత్రమే..



**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత స్థూల దేశీయోత్పత్తి 2024-25 ఆర్థికసంవత్సరానికిగానున 6.4 శాతం మాత్రమే ఉంటుందని కేంద్ర అర్థగణాంకశాఖ ప్రకటించింది. మొదటి అర్థభాగంలో అత్యంత మందగమనంతో ఉన్నప్పటికీ వనయవసాయ, పారిశ్రామిక రంగాల కార్యకలాపాలు భారీగాపెరుగుతున్నందున గ్రామీణ డిమాండ్ రెండో అర్థభాగంలో మరింతగా పెరుగుతుందని అంచనావేసింది. దీనివల్ల ఆర్థికవృద్ధి 6.4 నుంచి 6.8శాతంగా ఉండవ చ్చని అంగణాంకశాఖ ప్రకటించింది. వాస్తవ జిడిపి 2024-25 సంవత్సరంలో 6.4శాతంగా ఉంటుందని, అంతకుముందు 2023-24లో ప్రొవిజినల్ అంచనాలపరంగాచూస్తే 8.2శాతం నుంచి తగ్గుతుందని కూడా ప్రకటించింది. నామినల్ జిడిపి 2024-25లో 9.7శాతంగా ఉంటుందని అంచనా. 2023-24 సంవత్సరంలో 25శాతం వృద్ధి ఉంటుందని కేంద్ర అర గణాంకాలు, పథక కార్యాచరణశాఖ తన నివేదికలో వెల్లడించింది. వయవసాయం అనుబంధ రంగాలు చెప్పుకోదగిన విదంగా ఆర్థికవృద్ధి ఉంటుందని తేలింది. వాస్తవ జివిఎ వృద్ధి 3.8శాతంగా ఉంటుందని కూడా తెలిపింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 1.4శాతంగా ఉంది. వనయవసాయ రంగంలోనే భారీ వృద్ధి ఉంది. వ్యవసాయ అనుబంధ రంగాల్లో వాస్తవ జివిఎ వృద్ధి అంచనాలు 3.8శాతంగా ఉంది. అంతకుముందు సంవత్సరంలో ఉన్న 1.4శాతంనుంచి గణనీయంగా పెంచుకోగలిగింది. వ్యవసాయరంగం ప్రకారం చూస్తే ఇప్పటివరకూ పటిష్టమైన వృద్ధి ఉన్నట్లు తెలుస్తోంది. రుతుపవనాలు సకాలంలో రావడం సాధారణ సగటును మించి వర్షపాతం నమోదుకావడం వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా వర్షపాతం రావడం అనేది వ్యవసాయానికి కలిసొచ్చింది. దీనివల్ల పంట దిగుబడులు పెరిగి వ్యవసాయాదాయం పెరి గింది. ఇక నిర్మాణరంగం, ఆర్థికరంగం, రియల్‌ఎస్టేట్, వృత్తిపరమైన సేవలరంగం కూడా పటిష్టమైన వృద్ధిని కనబరిచాయి. నిర్మాణ రంగంలో వాస్తవ జివిఎ 8.6శాతంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న మౌలికవనరుల అభివృద్ధి, హౌసింగ్ డిమాండ్, పట్టణీకరణ దోరణులు కొంత ఆర్థికవృద్ధికి దోహదంచేసాయి. అదే సమయంలో ఆర్థికరంగం, రియల్‌ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగాల్లో 7.3శాతం వృద్ధి కనిపించింది.

## యేడాదిలో 901 మందికి మరణశిక్ష అమలుచేసిన ఇరాన్



**టెహ్రాన్, జనవరి 7:** గల్ఫ్‌దేశం ఇరాన్‌లో ఒక్క ఏడాదికాలంలోనే 901 మందికి మరణశిక్షను అమలుచేసింది. డిసెంబరులో ఒక్క వారంలో అయితే 40 మందికి ఈశిక్ష అమలుచేసినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. మృతుల్లో 31 మంది మహిళలు కూడా ఉన్నారని తెలిపింది. ఈ కఠిన శిక్షకు గురయ్యేవారి సంఖ్య పెరుగుతుండటం కలవరపరుస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఏటికేటికీ ఈ సంఖ్యలో మరోసారి పెరుగుదల కనిపిస్తోందని తెలిపింది. హత్య మాదకద్రవ్యాల అక్రమరవాణా, అత్యాచారం, లైంగిక దాడి వంటి నేరాలకు ఇరాన్‌లో మరణదండన అమలుచేస్తుంటారు. చైనా మినహా ఒక ఏడాది కాలంలో ఈరతహా శిక్ష ఎక్కువగా అమలుచేసేదేశం ఇరాన్ కావడం గమనార్హం. అమ్నెస్టీ ఇంటర్నేషనల్‌సహా పలు మానవ హక్కుల గ్రూపుగణాంకాలప్రకారం చైనా పరంగా పూర్తి వివరాలు అందుబాటులో లేవు. ప్రజల్లో భయంపెంచేందుకు ఇరాన్‌ఈ శిక్షను వాడుకుంటున్నదని పలువురు హక్కుల కార్యకర్తలు విమర్శించారు. రెండేళ్ల కితం దేశవ్యాప్తంగా పెల్లుబికిన నిరసనల నేపథ్యంలో ఈదండనను బూచిగా చూపించి భయపెట్టడం ఎక్కువయిందన్న విమర్శలు పెరిగాయి. మాదక ద్రవ్యాలకు సంబంధించిన కేసుల్లోనే గత ఏడాది మరణశిక్ష ఎక్కువ అమలయినప్పటికీ 2022 నవరసనలతో సంబంధం ఉన్నవారిని కూడా ఉరితీసినట్లు సమితి వెల్లడించింది. మరణశిక్షను పూర్తిగా రద్దుచేసేదిశగా చర్యలు తీసుకోవాలని ఇరాన్ ప్రభుత్వాన్ని కోరింది. 2022లో ఇరాన్‌లో పోలీసు కస్టడీలో ఉన్న ఒక యువతి మృతి చెందడం నిరసనలకు దారితీసింది. హిజబ్ సరిగ్గా ధరించలేదన్న ఆరోపణలతో మాషా అమ్నీ అనే యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడే ఆమె అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలింది. పోలీసులు ఆమెను తీవ్రంగా హింసించడంవల్లనే మృతిచెందిందని ఆరోపిస్తూ అక్కడి మహిళలు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. వాటిని ఇరాన్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసిందన్న ఆరోపణలున్నాయి.

# రాష్ట్రీయ స్మృతిస్థల్‌లో ప్రణబ్‌కు స్మారకం

### కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పిన మాజీ రాష్ట్రపతి కుమార్తె శర్మిష్ఠ

## ఇంకా తేలని



**న్యూఢిల్లీ, జనవరి 7:** దివంగతప్రధాని మన్మోహన్ సింగ్ పేరిట స్మతి వనం ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసిని సంగతి తెలిసిందే. ఆయన అంత్యక్రియలను కూడా స్మృతివనంలోనే నిర్వహిస్తామని పట్టుబట్టినా మన్మోహన్ అంత్యక్రియలు నిగమ్‌బోధ్‌లో నిర్వహించారు. ఇదిలా ఉంటే కొత్తగా మరో స్మృతివనం వెలు గులోకి వచ్చింది. మాజీ రాష్ట్రపతి ప్రణబ ముఖర్జీకి రాష్ట్రీయ స్మృతి స్థల్‌లో ఒక స్మారకాన్ని ఏర్పాటుచేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈమేరకు ఆయన కుమార్తె షర్మిష్ట ముఖర్జీకి లేఖరాసింది. రాష్ట్రీయ స్మృతి స్థల్‌లోనే మాజీ రాష్ట్రపతులు, ఉపరాష్ట్రపతులు, ప్రధానమంత్రులకు స్మృతి స్థల్‌లు ఏర్పాటుచేస్తారు. రాజ్‌ఘాట్ అని చెప్పే ఈ ప్రాంతాన్ని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రీయ స్మృతి స్థల్‌గా నామకరణం చేసింది. ప్రణబ్‌కుటుంబం తమ తండ్రికి స్మృతివనం నిర్మించాలని కోరనప్పటికీ కేంద్రం ముందుకువచ్చి స్మృతివనం నిర్మించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, తానుకృతజ్ఞతలు చెప్పేందుకు తనకు మాటలు చాలడంలేదని ఈసందర్భంగా ఆమె అన్నారు. ప్రధాని మోడీని కలిసి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. డా.మన్మోహన్‌సింగ్ పరమపదించిన తర్వాత గతనెల 26వ తేదీ అంత్యక్రియలను నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఏర్పాటుచేసారు. అయితే ఖర్గే మాత్రం సింగ్ అంత్యక్రియలను ఆయన స్మృతిస్థల్‌లోనే నిర్వహించాలని కోరుతూ లేఖరాసారు. కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ కూడాకేంద్రం వైఖరిని తప్పుపట్టారు. మొట్ట మొదటి సిక్కుప్రధానిని కేంద్రం అవమా నించిందని ఆయన అన్నారు. అయితే బిజెపి కూడా ఇందుకు తగ్గేదిలేదన్నట్లు కాంగ్రెస్ పార్టీ పివినరసింహారావును అవమానించలేదా అని గుర్తుచేసారు. ఆ పార్టీ పీవీకి స్మారకవనం నిర్మించలేకపోయిందని, పీఎం మోడీ మాత్రమే 2015లో స్మృతివనం నిర్మించేందుకు కృషిచే సారని, 2024లో ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించారని బిజెపి ప్రతినిది సిఆర్‌కేశవన్ గుర్తుచేసారు. స్మృతి వనం నిర్మాణంపై షర్మిష్ట మాట్లాడుతూ తన తండ్రి 2020లో చనిపోయారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్‌కమిటీ సమావేశం కూడా జరగలేదన్నారు. తన తండ్రి చనిపోతే కాంగ్రెస్ పార్టీ కనీసం వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించి సంతాప సభకూడా నిర్వహించలేదని, ఒక సీనియర్ నాయకుడు మాట్లాడుతూ గతంలో నలుగురు అధ్యక్షులకు కూడా ఇదే జరిగిందని చెప్పారన్నారు. కెఆర్ నారాయణన్ చనిపోయినపుడు వర్కింగ్‌కమిటీని సమావేశ పరిచి సంతాప సందేశం కూడా ప్రకటించారని ఆమె గుర్తుచేసారు. ఈ వివాదం రాజుకుంటున్న తరుణంలోనే హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్‌కోసం స్మృతి స్థలాన్ని ఎంపికచేస్తామని ప్రకటించారు. రాష్ట్రీయ స్మృతిస్థల్‌తోపాటు ఇతర అనేక ప్రాంతాలు కూడా చూసినట్లు చెపుతున్నారు. ప్రభుత్వం కూడా ఆయన కుటుంబంతో సంప్రదింపులు జరుపుతూనే ఉందని హోంశాఖ ప్రతినిదులు చెప్పారు. మొత్తంగాచూస్తే దివంగత నేతల స్మృతివనాల ఏర్పాటులో కూడా రాజకీయం రాజుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది.



### కేసుల సత్వర దర్యాప్తుకోసం

## భారత్ పోల్ పోర్టల్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, జనవరి 7:** కేసుల సత్వర విచారణ కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త వ్యవస్థను ఆవిష్కరించింది. 'భారత్‌పోల్' పేరిట తీసుకొచ్చిన పోర్టల్‌ను మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించారు. అంతర్జాతీయ కేసుల పరంగా కొత్తశకం ప్రారంభించి నటయిందని అమిత్‌షా పోర్టల్‌ను ప్రారంభిస్తూ వ్యాఖ్యలుచేసారు. దర్యాప్తుసంస్థలు సరికొతనత సాంకేతిక పద్దతులను వినియోగించుకుని పరారీలో ఉన్న నేరగాళ్లను అదుపులోకి తీసుకునేందుకు ఇది ఉపకరిస్తుందని ఏజెన్సీ లు వేగంగా అంతర్జాతీయ పోలీసుల సహకారం తీసుకునేందుకు సిబిఐ సహకారంతో దీనిని అభివృద్ధిచేసినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన దర్యాప్తు సంస్థలు ఇంటర్‌పోల్‌తో సులువుగా కనెక్ట్ అయ్యేందుకు ఇది వీలు కల్పిస్తున్నదని, ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించి మన వ్యవస్థల్లో మార్పులు చేసుకోవాల్సిన ఆధునిక సాంకేతికతలను ఉపయోగించాల్సిన సమయం ఇదని అన్నారు. ఆదిశగా భారత్‌పోల్ అనేది ఒకముందడుగు అని అమిత్‌షా అన్నారు. ఈ కొత్త వ్యవస్థతోపాటు మూడు నేరచట్టాలగురించి రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చే బాధ్యతలను సిబిఐ తీసుకోవాలని ఈ సందర్భంగా అమిత్‌షా కోరారు.

## ఢిల్లీ సిఎం నివాసాన్ని రద్దు చేసిన కేంద్రం

### ఆవేదన వ్యక్తం చేసిన అతిశి

**న్యూఢిల్లీ, జనవరి 7:** ముఖ్యమంత్రిగా తనకు కేటాయించిన నివాసాన్ని కేంద్ర ప్రభుత్వం తాజాగా మరోసారి రద్దు చేసిందని ఢిల్లీ సిఎం అతిశీ విమర్శించారు. మూడు నెలల వ్యవధిలో ఇలా జరగడం ఇది రెండోసారని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ నివాసాన్ని రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నోటీసులు వచ్చాయని అన్నారు. ఇంటిని ఖాళీ చేయాల్సిందిగా అందులో పేర్కొన్నారని వివరించారు. తన కుటుంబ సభ్యులను బిజెపి లక్ష్యంగా చేసుకుంటోందని అతిశీ ఆరోపించారు. నేను సిఎంగా ఎన్నికైన తరువాత మా వస్తువులన్నీ బిజెపి కార్యకర్తలు రోడ్డు మీదకి విసిరేశారు. మా నివాసాలను బిజెపి గుంజుకోవచ్చేమో కానీ, ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం పని చేయకుండా మమ్మల్ని ఆపలేరు. అవసరమయితే ఢిల్లీ ప్రజల ఇళ్లలోనే ఉంటూ వాళ్ల కోసం పనిచేస్తా అని అన్నారు. మరోవైపు ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అదే నెల 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఢిల్లీలో మొత్తం 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2.08 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. 13,033 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి, అన్ని కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. 85 ఏళ్ల పైబడిన వారికి ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనున్నట్లు తెలిపింది.

## అసోం బొగ్గుగనిలోకి వరదనీరు: ముగ్గురు కార్మికులు మృతి!

**గౌహతి, జనవరి 7:** ఈశాన్య రాష్ట్రం అస్సాంలోని ఓ గనిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గనిలో నీరు ఉప్పొంగడంలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు లోపలే చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ ఘటన దిమా హసావ్ జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని బొగ్గు గనిలోకి తొమ్మిది మంది వెళ్లారు. ఈ క్రమంలోనే లోపల నీరు ఉప్పొంగింది. నీటి ప్రవాహం పెరగడంతో గని నుంచి వరద బయటకు వచ్చింది. దీంతో అందులో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సహాయక బృందాలు అవిశ్రాంతంగా పని చేస్తున్నాయి. అయితే అందులో ఇప్పటికే ముగ్గురు కార్మికులు చనిపోయినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇంకా మృత దేహాలను మాత్రం స్వాధీనం చేసుకోలేదని తెలిపారు. మిగిలినవారిని రక్షించేందుకు హెలికాప్టర్లు, ఇంజినీర్ల సహాయంతో చర్యలు చేపట్టారు. నిన్నరాత్రి గని నుంచి ఒక్కసారిగా వరద వచ్చింది. లోపల చిక్కుకున్నవారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. జాతీయ, రాష్ట్ర విపత్తు సహాయక దళాలు, ఆర్మీ నుంచి రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి అని జిల్లా పోలీసు ఉన్నతాధికారి మయాంక్ కుమార్ తెలిపారు. కాగా 2019లో పొరుగు రాష్ట్రం మేఘాలయాలో ఇలాంటి విపత్తే సంభవించింది.

# రిటైరయ్యాక హిమాలయాల్లో సేద తీరుతా


## సిఇసి రాజీవ్‌కుమార్



**న్యూఢిల్లీ, జనవరి 7:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును మంగళవారం విడుదలచేసిన సిఇసి రాజీవ్‌కుమార్ ఈసందర్భంగా ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేసారు. పదవీ విరమణ తర్వాత తాను హిమాలయాలకు వెళ్లి కొన్ని నెలలు అక్కడే ఉంటానన్నారు. తాను డీటాక్స్ పై కావాలనిక ఒరుకుంటున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 18న రిటైర్ కానున్న ఆయన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలచేసారు. ఈ సందర్భంగా మీడియా ప్రశ్నలకు ఆయన స్పందించారు. తనకు కొంత ఏకాంతం, స్వీయ అధ్యయనంకోసం సమయం కావాలి. ఇందుకోసం మీ అందరికీ దూరంగా వెళతా. హిమాలయాల్లో సుదూర ప్రాంతానికి వెళ్లి నాలుగైదునెలలు అక్కడే ఉంటా. అనవసర అంచాలనుంచి పూర్తిగా విముక్తుణ్ణి అవుతా అని రాజీవ్‌కుమార్ చెప్పారు. తాను మున్సిపల్ స్కూలులో చదువుకున్నానని చెట్టుకింద తరగతులు విన్నరోజులు గుర్తుచేసుకున్నారు. ఎబిసిడిలను ఆరో తరగతిలో నేర్చుకున్నానని చెప్పారు. అందుకే అణగారిని వర్గాల చిన్నారులకు బోధించడం తనకెంతో ఇష్టమని అన్నారు. రాజీవ్‌కుమార్ బీహార్ కేడర్‌కు చెందిన 1984 ఐఎఎస్ అదికారి. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా సెప్టెంబరు 2020లో బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌కుమార్ మే 15వ తేదీ 2022నుంచి పూర్తికాలపు సిఇసిగా కొనసాగుతున్నారు.


## కస్క్‌లో రష్యా-ఉక్రెయిన్ మధ్య హోరాహోరీ పోరు

### 38 వేల మంది శత్రు సైన్యాన్ని హతమార్చాం: జెలెన్‌స్కీ



**కీవ్, జనవరి 7:** రష్యా భూభాగమైన కస్క్ ప్రాంతంలో కొనసాగిస్తోన్న ఎదురుదాడిలో తాము గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. రష్యా భూభాగంపై బఫర్ జోన్‌ను సృష్టించి, ఆ దేశానికి చెందిన మిలిటరీ ఆస్తులను ధ్వంసం చేశామని ప్రకటించారు. శత్రు సైన్యంలో 38వేల మంది చనిపోయారని వెల్లడించారు. వారిలో 15 వేల మంది రష్యా సైనికులు ఉన్నట్లు తెలిపారు. రష్యా సైన్యానికి మద్దతుగా పోరాడుతున్న ఉత్తరకొరియా సైనికులు కూడా భారీగా చని పోయినట్లు ఇప్పటికే జెలెన్‌స్కీ ప్రకటించారు. పొక్రోస్క్ ప్రాంతంలో ప్రస్తుతం పోరు తీవ్రంగా సాగుతోందని వెల్లడించారు. ఖర్కివ్, సుమీ ప్రాంతాల్లోని గ్రామాలపై గైడెడ్ బాంబులను రష్యా ప్రయోగిస్తోందని ఆరోపించారు. గగనతల రక్షణ వ్యవస్థల్ని పెంచాల్సిందిగా తమ మిత్రపక్షాలను కోరనున్నామని తెలిపారు. మరో పక్క, కస్క్ ప్రాంతంలో గత 24 గంటల్లో 540 మంది ఉక్రెయిన్ సైనికులను హతమార్చామని ఇదివరకే రష్యా రక్షణ శాఖ ప్రకటించింది. ఉక్రెయిన్ ప్రయోగించిన 8 అమెరికా క్షిపణులు, 72డ్రోన్లను తమ గగనతల వ్యవస్థ కూల్చేసినట్లు పేర్కొంది.

## భారీబాంబుల తయారీకి ఇజ్రాయెల్ నిర్ణయం



**జెరూసలేం, జనవరి 7:** ఆయుధాల కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకొనేలా ఇజ్రాయెల్ కీలక నిర్ణయం తీసుకొంది. ఎల్బిట్ సిస్టమ్స్‌తో కలిసి స్థానికంగానే భారీ బాంబులను తయారుచేసేలా రెండు ఒప్పందాలను చేసుకొంది. దీనిలో భాగంగా సరికొత్త ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రక్షణ శాఖ రెండు ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఐడిఎఫ్ కార్యకపాలను బలోపేతం చేయడానికి ఈ నిర్ణయం చాలా కీలకమైందని ఆ దేశ రక్షణ శాఖ పేర్కొంది. ఇక తొలి ఒప్పందంలో భాగంగా ఎల్బిట్ సంస్థ ఇజ్రాయెల్ వాయుసేనకు వేలకొద్ది భారీ బాంబులను సరఫరా చేస్తుంది. అమెరికా నుంచి ఆయుధ సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించుకోవడానికి ఈ నిర్ణయం తీసుకొంది. ఇటీవల ఒక షిప్‌మెంట్‌ను ఇజ్రాయెల్‌కు పంపకుండా నిలిపివేయాలని బైడెన్ సర్కారు నిర్ణయించడం టెల్‌అవీవ్‌ను ఆలోచనలో పడేసింది. ఇక రెండో ఒప్పందం కింద జాతీయ స్థాయిలో వినియోగానికి వీలుగా ముడిపదార్థాల ప్లాంట్‌ను కూడా ఎల్బిట్ ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు వాటిని విదేశాల నుంచి ఇజ్రాయెల్ దిగుమతి చేసుకొంటోంది. ఈ యేడాది మేలో ఇజ్రాయెల్‌కు సరఫరా చేయాల్సిన ఆయుధాలను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసింది. ఇందులో 2000 పౌండ్ల బరువైన 1800, 500 పౌండ్ల బరువైన 1700 బాంబులు ఉన్నాయి. ఆత్మరక్షణకు అవసరమైన ఆయుధాలను ఇజ్రాయెల్‌కు సరఫరా చేస్తామని, అయితే రఫాలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో గత వారం ఈ నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో అమెరికా రక్షణ మంత్రి ఆస్టిన్ వివరణ ఇచ్చారు.

# అలసందలు పెరుగుతున్నాయ్

### ఎప్పటికప్పుడు చిత్రీకరిస్తున్న కెమెరాలు అంతరిక్షంలో ఇస్రో పరిశోధన సక్సెస్



**శ్రీహరికోట (తడ), జనవరి 7 ప్రభాతవార్త:** అంతరిక్షంలో అలసందలు ఎప్పటికప్పుడు సేద్యానికి సిద్ధమవుతున్నాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రోదశిలోకి పంపించిన అలసందలు క్రమేణా ఆకులు తొడిగి శాస్త్రవేత్తల పనితీరుకు నిదర్శనంగా నిలిచాయి. గత నెల 30న పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా ప్రయోగించిన పేలోడ్లలో కంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటల్ లాంచ్ స్టడీ ఒకటి. రాకెట్‌లోని నాలుగవ దశలో అమర్చిన ఈ పేలోడ్‌లో 8 అలసంద గింజలను పంపించారు. వీటికి తగినంత సూక్ష్మ గురుత్వాకర్షణ సౌక ర్యాలు సమకూర్చారు. ఈ వాతావరణంలో ఎప్ప టికప్పుడు వీటిని పరీక్షిస్తున్నారు. అయితే ఈ గింజలు మొక్కలై ఒక్కొక్కటి రెండు ఆకులు చొప్పున రెక్కలు తొడిగి తన పనితనాన్ని నిరూ పించాయి. ఈ ప్రకృతి ప్రభావాన్ని ఎప్పటికప్పుడు రోదశిలో అమర్చిన కెమెరాల ద్వారా భూకేంద్రాలకు సమాచారం అందింది. దానికి సంబంధించి ఒక చిన్న వీడియోను ఇస్రో శాస్త్రవేత్తలు తమ సమాచార మాధ్యమం ద్వారా విడుదల చేశారు. ఇటువంటి క్రాప్స్ ప్రయోగం విజయవంతం కావడంతో భవిష్యత్‌లో వ్యోమగాములకు అంతరిక్షంలోనే ఆహారం లభించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

**డాకింగ్ పరిశోధన ఆలస్యం**

ఇస్రో శాస్త్రవేత్తలు పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టిన రెండు స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం ప్రక్రియ కొంత ఆలస్యమవుతోంది. మంగళవారం ఈ జంట ఉపగ్రహాలు ఒక్కచోటికి చేరి అనుసంధానం కావాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియను రెండురోజులు వాయిదా వేశారు. దీనికి సంబంధించి స్వల్ప సాంకేతిక సమస్య ఏర్పడినట్లు తెలుస్తోంది. ఇందులో ఉపయోగించిన ఛేజర్, టార్గెట్ ఉపగ్రహాలు లింక్ అయ్యే కార్యక్రమాలో సెన్సార్ సమస్య ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించి 48 గంటల వ్యవధిలో పరిశోధన మొదలుపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైతే అమెరికా, చైనా, రష్యాల తర్వాత మనమే ఆ ఘనత సాధించినట్లవుతుంది. ఈ డాకింగ్ ప్రక్రియ విజయవంతం కావాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు.

## ఆశారాంకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్!



**న్యూఢిల్లీ, జనవరి 7:** అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాంకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల నేపథ్యంలో న్యాయస్థానం ఆశారాంకు మార్చి 31 వరకు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్‌పై విడుదలైన ఆయన తన అనుచరులను కలవకూడదని కోర్టు ఆదేశించింది. అంతేకాక ఆశారాం ఆసుపత్రికి వెళ్లేందుకు భద్రత కల్పించాలి తప్ప ఆయన ఎక్కడికి వెళ్లాలో నిర్దేశించవద్దని పోలీసులను కోరింది. గుజరాత్ మోతేరాలోని ఆశారాం ఆశ్రమంలో పనిచేస్తున్న సమయంలో తనపై ఆయన పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు సూరత్‌కు చెందిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2001 నుంచి 2006 మధ్య తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని ఆమె ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశారాంతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదుచేశారు. ఈ కేసులో గాంధీనగర్ సెషన్స్ కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. మిగిలినవారికి సంబంధించి ఎలాంట సాక్ష్యాధారాలు లేక పోవడంతో వారిని విడుదల చేశారు. అనంతరం ఆశారాంకు జీవితఖైదు విధిస్తూ తీర్పుఇచ్చింది.



ప్రజాభవన్‌లో మంగళవారం సింగరేణి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు

## అన్ని రంగాలకు సింగరేణి విస్తరణ

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌ను అన్ని రంగాల్లోనూ విస్తరింప చేసేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క అన్నారు. ప్రజాభవన్‌లో మంగళవారం సింగరేణి క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో వివిధ వినూత్న కార్యాచరణ కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కేవలం బొగ్గు ఉత్పత్తులకు మాత్రమే సింగరేణి కార్యకలాపాలను పరిమితం చేయకుండా ఇతర రంగాల వైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇందులో భాగంగా సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందిచనట్లు వెల్లడించారు. కాగా నూతన సాంకేతిక పరిజ్ఞానం, సంక్షేమంతో పాటు గత ఏడాది జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా క్యాలెండర్ రూపొందించినట్లు సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం ఎస్డిఎం సుభానీ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను కెటిఆర్ గౌరవించడం నేర్చుకోవాలి

### భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** క్వాష్ పిటిషన్ కొట్టివేత అనంతరమైనా కెటిఆర్ చట్టాలను కోర్టులను గౌరవించడం నేర్చుకోవాలని భువనగిరి ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడి హితవుచెప్పారు. హైకోర్టు కూడా నీ కేసును చూసిన తర్వాత నీ గొప్పతనాన్ని గుర్తించి మీరు వేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టి వేసిందని ఆయన వివరించారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని తెలియకుండా మీపైన ఫార్ములా ఈ రేస్ కేసు నమోదు అయిన తర్వాతమీరు మేకపోతు గాంభీర్యంతో నన్ను అరెస్టు చేసుకోండి అని సవాల్ విసిరావని కిరణ్ కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. కావాలంటే జైలుకు వెళ్లడానికైనా సిద్ధం అని తొడలు కొట్టినవు కెటిఆర్ నిన్న ఈడి సమన్లు జారీ చేసిన తర్వాత మా లీగల్ టీం ను అనుమతించలేదని ఏవో కథలు చెప్పి డ్రామాలు ఆడినాడని ఎద్దేవా చేశారు. నాపై తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మొసలి కన్నీరుకారుస్తున్నారని అన్నారు. నా ఇంట్లోకి ఒక అజ్ఞాత వ్యక్తిని పంపించి ఏదో ఆధారాలు పెట్టింద్రు అని తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించినవు అని అన్నారు. కెటిఆర్ నువ్వు ప్రతి దానిని రాజకీయం చేస్తూ స్టోరీలు చెబుతూ డ్రామాలు ఆడొద్దు అన్నారు.

**క్వాష్ పిటిషన్ కొట్టివేతతో కెటిఆర్‌కు జైలు భయం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

హైకోర్టు క్వాష్‌పిటిషన్ కొట్టివేయడంతో కెటిఆర్‌కు జైలు భయం పట్టుకొందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశా రు. సిఎల్‌పి కార్యాలయంలో మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పాలనలోని అవినీతి అక్రమాల నుంచి ప్రజలను డైవర్షన్ చేయడానికి హరీష్ రావు ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. హరీష్ రావు రాజకీయ కక్ష సాధింపు చర్యలని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడు, అధికారంలో ఉన్నప్పుడు మా రేవంత్ రెడ్డి పైన వందకు పైగా కేసులు పెట్టారు ఆ కేసులన్నీ రాజకీయ కక్ష సాధింపు తోనే పెట్టినవా? అప్పుడు మీకు రాజకీయ కక్షలు గుర్తుకురాలేదా అని నిలదీశారు.

రాజకీయ కక్ష సాధింపులతో ప్రశ్నించే గొంతులను అరెస్టు చేశారు అని ఆయన అవేదన చెందారు. కెటీఆర్ సిరిసిల్ల కు వస్తే ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేశారని గుర్తుచేసుకున్నారు. అలాంటి కేటీఆర్‌కు ఇప్పుడు జైలు భయం పట్టుకుంది. మా పాలనలో అన్నివర్గాలు సంతోషంతో ఉన్నారు ఎవరిపై రాజకీయ కక్షలు లేవని ఆయన కితాబు ఇచ్చుకున్నారు. రైతు భరోసా ప్రకటన తో రైతులు సంతోషంగా ఉన్నారు, సంతోషంగా లేనిది బీఆర్ఎస్ పార్టీ నే అని ఆయన అన్నారు.

కేటీఆర్ ఒక్కటి మాత్రం గుర్తుంచుకో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. చట్టం తన పని తాను చేసుకుంటూ పోయినప్పుడు కేటీఆర్ ఊచలు లెక్క పెట్టాల్సి వస్తే అది ఆయన కర్మ మాత్రమే అని అన్నారు. చేసిన అవినీతి , అక్రమాల వల్లనే కేటీఆర్ ఊచలు లెక్కపెడతాడు ఇది తప్పదు కేటీఆర్ ని అరెస్ట్ చేస్తే అల్లర్లు చేయాలని గతంలో చూశారు కానీ ఎవ్వరు ఇప్పుడు ఆయన మొర ఆలకించి ఆందోళన చేయడానికి సిద్ధంగాలేరు వాళ్ళకు మంచిఏదో చెడు ఏదో తెలిసింది అని అన్నారు.

## కెటిఆర్ పాస్‌పోర్టును సీజ్ చేయాల్సిందే: బల్మూర్ వెంకట్



**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** కేటీఆర్ ఇతర దేశాలకు పారిపోయే అవకాశం ఉందిఅందుకే ఎసిబి అధికారులు కేటిఆర్ పాస్ పోర్ట్ సీజ్ చేయాలని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. గాంధీభవన్ మంగళవారం ఆయన మాట్లాడుతూ కేటిఆర్ తప్పు చేయకపోతే ఆయనకు లీగల్ టీమ్ ఎందుకు ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆలోచించుకోవాలి, అదొంగలకు అండగా ఉంటారా, ప్రజలకు అండగా ఉంటారా? అని ఆయన నిలదీశారు. హెచ్ఎండిఎ లో ఆస్తులు నీకు మీ నాన్న కేసీఆర్ కట్టబెట్టినాడా కేటిఆర్? అని ప్రశ్నించారు. రూ.55 కోట్లు ప్రజల సొమ్ము ప్రభుత్వ ఆస్తిబాధ్యత గల శాసన సభ్యుని గా తప్పు చేయలేదని ప్రూవ్ చేసుకోవాలి అని ఆయన హితవు చెప్పారు.

మీ అవినీతిలో 55కోట్లు చిన్నవి కావొచ్చు కానీ ప్రజల సొమ్ము దోచుకుంటే వదిలే ప్రసక్తే లేదు అని ఆయన హెచ్చరించారు. తప్పు చేస్తే ఎవరినైనా ప్రభుత్వం వదిలి పెట్టదుకేటిఆర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతుండుఏమి తప్పు చేయకపోతే కేటిఆర్ ఎందుకు విచారణకు హాజరు కాలేదు అని ఆయన ప్రశ్నించారు. డ్రామా రావు రాజకీయ లబ్ది కోసమే విచారణకు పోలేదుదోచుకున్న ప్రజల సొమ్మును ప్రజలకు పంచిపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు.

## దర్యాప్తు సంస్థల దగ్గరకు వెళ్లకుండా కెటిఆర్ చూపు అడ్డదారుల వైపు

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** దర్యాప్తు సంస్థల దగ్గర వెళ్లకుండా కెటిఆర్ అడ్డదారులు వెతుక్కుంటున్నాడు, ఫార్ములా ఈ కేసు లొట్టపీసు, తూపేల్ కేసు అయితే ఎందుకింత గగ్గోలు పెడుతున్నారు? ఎదుర్కోవచ్చు కదా? అంటూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సవాల్ చేశారు. సిఎల్‌పి కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కేసు విషయంలో ఎందుకు భయపడుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి అన్నారు. కేటీఆర్ కేసును తెలంగాణ ప్రజలందరి కేసు గా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఇందులో కుట్ర దాగి ఉంది అన్నారు. ఏ నేరం చేయకపోతే దర్యాప్తు సంస్థల దగ్గరకు వెళ్లి కేటీఆర్ తన వాదనను వినిపించాలి అని ఆయన అన్నారు. దర్యాప్తు సంస్థల దగ్గర వెళ్లకుండా అడ్డదారులు వెతికే కంటే నేరం చేయకపోతే దర్యాప్తు సంస్థలకు సహకరించాలని హితవు చెప్పారు. దర్యాప్తు సంస్థల నుంచి పారిపోయే ప్రయత్నం చేస్తున్నాడంటే తప్పు చేశారని అర్థమోతోందని వీరేశం భాష్యంచెప్పారు. బీఆర్ఎస్ ఎన్ని ధర్నాలు, ఆందోళనలు చేసినా తెలంగాణ ప్రజలు నమ్మరనిఆయన చెప్పారు. తెలంగాణ సమాజం బీఆర్ఎస్ నేతలను చట్టం ముందు దోషులు గా నిలబెట్టాడానికి కంకణం కట్టుకొన్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కెటిఆర్ అరెస్టు అవడం ఖాయమని తెలియడంతో సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. రైతుభరోసా విషయంలో రైతు సంతోషంగా ఉన్నారు కానీ బీఆర్ఎస్ నేతలకే జీర్ణం కావడం లేదు అని అన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తుల కోసం రైతుల వద్దకే వ్యాపారులు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రైతుల వద్దకే మార్కెట్లు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. ఇందుకు రాష్ట్రంలో మూడు ఆత్యాధునిక మార్కెట్లను అధునాతన హంగులతో ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ మార్కెట్ల ద్వారా వ్యాపారులు రైతుల వద్దకు వెళ్లి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఇక ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టం చేశారు. రైతులు, ప్రజా ప్రజాప్రతినిధులు, మంత్రుల వద్ద నుండి వచ్చే విజ్ఞప్తులపై సత్వరమే స్పందించి వాటిని పరిశీలించిన తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇదే సమయంలో కొన్ని అంశాలను పరిష్కరించడంలో జరుగుతున్న జాప్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాగా అధిక మొత్తం సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం అందేలా వ్యవసాయ యాంత్రీకరణ, సూక్ష్మ సేద్య పరికరాలకు మరింత ప్రోత్సాహం కల్పించాలన్నారు. అలాగే సంచార భూసార పరీక్షా కేంద్రాలను పూర్వపు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలలో ప్రస్తుత ఉన్న మౌలిక సదుపాయల వృద్ధికి, కొత్త భవనాల నిర్మాణానికి అవసరమైన నిధుల నిమిత్తం అంచనా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. ఇక రైతు వేదికల నిర్వహణ ఖర్చులకు సంబంధించి నిధుల విడుదలకు చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 1000 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. రైతు భరోసా అమలుకు చర్యలు వేగవంతం చేయాలని, సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. వచ్చే 2025-26 వార్షిక అంచనా బడ్జెట్‌కు సంబంధించి ప్రభుత్వ ప్రాధాన్యతలను, కేంద్ర పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

## రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడి చేయడం తగదు

### బిజెపి నాయకుల ప్రతిదాడులు కూడా ప్రజాస్వామ్యానికి చేటు

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు నిరసనలు ప్రజాస్వామిక పద్దతులలో వ్యక్తీకరించాలని రాజకీయపార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం తగదని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ హితవుచెప్పారు. బిజెపి నాయకలు కూడా గాంధీభవన్‌పై ప్రతిదాడులు చేయడంకూడా ప్రజాస్వామ్యానికి చేటుల కలిగించేచర్యలని ఆయన ఖండించారు. బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకుల దాడిపై టీపీసీసీ తీవ్ర అసంతృప్తితో ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.. ప్రియాంక గాంధీ పై బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించాల్సినవే అయితే ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన ఉండాలని ఇలా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉండకూడదని యువజన కాంగ్రెస్ నాయకులకు సూచించారు. . యూత్ కాంగ్రెస్ ఇలా ఒక రాజకీయ పార్టీ కార్యాలయంపైన దాడికి వెళ్లడం సరైంది కాదని యూత్ నేతలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ నేతలు కూడా ఇలా ప్రతిదాడులు చేయడం సరైనదని కాదని ఆయన అన్నారు. బీజేపీ నేతల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యం లో దాడులు పద్ధతి కాదు..శాంతి భద్రతల విషయంలో బీజేపీ నాయకులు సహకరించాలి. మరోవైపు దాడులకు తెగబడిన యూత్‌కాంగ్రెస్ నేతలను మహేష్ కుమార్ పిలిచి మందలించనున్నటుతెలిసింది.

## ఎస్సీ గురుకుల సంస్థలో ఐటి, పిఆర్‌ఓ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో ఐటీ ఇన్‌స్ట్రక్చర్, పిఆర్వో పోస్టుల భర్తీకి గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరకాస్తులు కోరబడుతున్నట్లు విద్యాలయాల సొసైటీ ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో ఐటీ ఇన్‌స్ట్రక్చర్ పోస్టులు 65, పిఆర్వో పోస్టులు 2ని భర్తీ చేయనున్నట్లు తెలిపింది. ఇన్‌స్ట్రక్చర్ల పోస్టులకు ఎంటెక్, బీటెక్, ఎంసీఏలలో కంప్యూటర్స్ చేసిన వారు, పీఆర్వో పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి, కనీసం 10 ఏళ్ల అనుభం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసాబ్ టాంక్‌లోని సంక్షేమ భవన్‌లోని సంస్థ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించింది.



బొల్లారం టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

## సెప్టెంబరులో ప్రజలకు అందుబాటులోకి టిమ్స్ ఆస్పత్రి

### రూ. 897 కోట్ల వ్యయంతో నిర్మాణం

### పనులను పర్యవేక్షించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 7, ప్రభాతవార్త:** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తుందని, అల్వాల్, (బొల్లారం)లో కోట్లాధి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం 6 నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెనస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాజీవ్ రహదారి ప్రధానరోడ్డు మార్గంలోని అల్వాల్ బొల్లారంలో 897 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రోడ్లు, భవనాల శాఖ, ముఖ్య కార్యదర్శి టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులన పర్యవేక్షించారు. మంత్రి మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఆస్పత్రి భవన నిర్మాణం పనులను పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను అదేశించారు. టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులు 80 శాతం పనులు పూర్తైయ్యాయన్నారు. ఈ ఆసుపత్రిలో 35 విభాగాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. 24 అపరే షన్ థియేటర్లు ఉంటాయన్నారు. వాస్తు పేరిత గత ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేయడం వల్ల పనుల్లో జాప్యం చేయడం జరిగిందన్నారు. 2025 డిసెంబరు నాటికి సనత్‌నగర్, ఎల్బీనగర్, అల్వాల్, (బొల్లారం) టిమ్స్ ఆసుపత్రులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. వచ్చే సెప్టెంబరు మొదటివారంలో టిమ్స్ ఆస్పత్రిని పూర్తిచేసి సిఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభి స్తామన్నారు. అల్వాల్ టిమ్స్ ఆస్పత్రి స్థలం విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒపి ్ఎంచి ఎన్‌ఒసి తీసుకువచ్చామన్నారు.

## హైదరాబాద్‌తో దీటుగా వరంగల్ అభివృద్ధి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 7:** హైదరాబాద్‌కు సమానంగా వరంగల్ అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ , సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఎక్స్ వేదికగా ఆయన అభిప్రా యాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వరం గల్ ప్రాముఖ్యతను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించారన్నారు. హైదరాబాద్ స్థాయిలో వరంగల్‌ను తీర్చిదిద్దడంలో భాగంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రేవంత్ రెడ్డి రెండు పర్యాయాలు వరంగల్ పట్ట ణానికి వచ్చారని పొంగులేటి గుర్తుచేశారు. మొదటి సారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి అభిప్రాయా లను తీసుకున్నారన్నారు. ఎయిర్ పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నాకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు.

రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, రూ. ఆరు వేల కోట్ల నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందని, భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని పొంగులేటి పేర్కొన్నారు.

## ప్రియాంకగాంధీకి ఢిల్లీ బిజెపి నేతలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### మాజీ ఎమ్మెల్యే, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:** భారత్ మాతాకి జై అంటారు భారత మాత కూతురు ప్రియాంక గాంధీని అవమానిస్తారా..? భేషరతుగా ఢిల్లీ బీజేపీ నేతలు ప్రియాంక గాంధీకి క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో మంగళవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ బిధురి కి మద్దతు ఇస్తున్నారా? మీరు అలా సమర్థించడం మంచిదేనా అని ప్రశ్నించారు. బిజెపి నేతలు అమర్యాద వ్యాఖ్యలకు ఆగ్రహం చెంది యూత్ కాంగ్రెస్ నేతలు బిజెపి కార్యాలయంపై దాడిచేశారు కానీ ఉద్దేశ్యపూర్వకంగా కాదని ఐనా మా టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ వారిని మందలించారని జయప్రకాష్‌రెడ్డి నియంత్రిం చారని కానీ కేంద్ర బిజెపి మంత్రులు వారి శ్రేణులను ప్రతిదాడులకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. రాజసింగ్ ముందు బిజెపి ఆఫీసులోకి ఎంట్రెన్స్ తెచ్చుకో ఆ తరువాత గాంధీభవన్ పేల్చివేస్తా అని ప్రకటన చేయాలని ఎద్దేవా చేశారు. మేము ఎప్పుడైనా బీజేపీ మహిళా నేతలను కించపరిచామా..? ఇదా మీ పద్ధతి మీరు అంత పెద్ద తోపులా మీరు రెచ్చగొడితే మా వాళ్ళు కూడా రెచ్చిపోతారుమా బలం ముందు మీ బలం సరి పోతుందా..?అని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం వేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మీ కార్యకర్తలను మీరు రెచ్చగొట్టడం మానుకోండని అన్నారు. విలువలతో అహింసా మార్గం లో రాజకీయాలు చేసే ప్రియాంక గాంధీ కుటుంబం పై మీ మాజీ ఎంపీ వ్యాఖ్యలు తప్పు పట్టాల్సింది పోయి సమర్దించుకుంటున్నారని ఆవేదన చెందారు.

## 'లక్ష డప్పులు, వేల గొంతులు'ను విజయవంతం చేయాలి

### రథయాత్రను ప్రారంభించిన మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 7, ప్రభాతవార్త:** వర్గీకరణ కోసం లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమం విజయవంతం కోసం పది జిల్లాల రథయాత్ర జయప్రదం కావాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు నగరంలో రథయాత్రను ప్రారంభించారు. మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ రథయాత్రను ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ప్రారంభించి మాట్లాడారు. రథయాత్ర బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం కృష్ణమాదిగ మాట్లాడుతూ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటాలను మాదిగలు చేస్తున్నారని చెప్పారు. పోరాటాల ఫలితంగా వర్గీకరణ ప్రక్రియ తుదిదశకు చేరిన సందర్భంలో అమలులోకి తీసుకువచ్చేలా ఘట్టాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత మాదిగలపైన ఉందన్నారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నగరంలో జరిగే లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఇంటి నుంచి ఒకరు డప్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు గోవందు నేరేష్‌మాదిగ, బిసి నేత డా.పృధ్వీరాజ్, కళాకారులు ఏపూరి సోమన్న, దరుపు ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై సంక్రాంతికి నివేదిక

### బిసి డెడికేటెడ్ కమిషన్ కసరత్తు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త :** తెలంగాణలోని స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం రాష్ట్ర సర్కార్ ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ సంక్రాంతి లోపు నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన కులగణన సర్వే డేటాను డెడికేటెడ్ కమిషన్ అవసరమైన మేరకు తీసుకోనుంది. రాష్ట్రంలో క్యాస్ట్ సెన్సస్ ఇప్పటికే పూర్తయి, డేటా కంప్యూటరీకరణ కూడా జరిగినట్లు ప్రభుత్వం వర్గాలు తెలిపాయి. రాష్ట్రవ్యాప్తంగా 56 బీసీలు ఉన్నట్టు గుర్తించారు. గతంలో నిర్వహించిన బహిరంగ విచారణలో వచ్చిన అంశాలతో పాటు ఇతర విషయాలను డెడికేటెడ్ కమిషన్ పరిశీలిస్తోంది. జనాభాలో 50 శాతానికిపైగా బీసీలు ఉంటే గ్రామాల్లో రిజర్వేషన్ వారికే ఇవ్వాలని దరఖాస్తులు డెడికెటేడ్ కమిషన్‌కు వచ్చినట్టు సమాచారం. ఈ క్రమంలో బీసీలకు రిజర్వేషన్లు శాతం, వాటి అమలు, అందులో ఎదుయ్యే న్యాయపరమైన చిక్కులు వంటి అంశాలై దృష్టిసారించింది. స్థానిక సంస్థల రిజర్వేషన్లలలో న్యాయపరమైన అంశాల్లో చిక్కులు రాకుండా ఉండేందుకు ప్రతి అంశాన్ని నిపుణులతో చర్చించేందుకు తుది కసరత్తును చేస్తోంది. కాగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను ఆన్‌లైన్ చేయడం పూర్తి కాగా, ఆ రిపోర్టును ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ బీసీ డెడికేటెడ్ కమిషనుకు అందజేసింది.

## 'వ్యవసాయ ఇంజినీరింగ్'కు అత్యంత ప్రాధాన్యం




### వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య

### 'ఫార్మ్ ఇంప్లిమెంట్స్ అండ్ మిషనరీ' 39వ వర్క్‌షాప్ ప్రారంభం

**హైదరాబాద్ (అత్తాపూర్) జనవరి 7, ప్రభాతవార్త :** రానున్న యేళ్లలో తక్కువ మానవ ప్రమేయంతో కొన్ని పంటల్ని సాగుచేసే పద్ధతులు రానున్నాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య అభిప్రాయపడ్డారు. 'వ్యవసాయ ఇంజినీరింగ్' అత్యంత ప్రాధాన్యమున్న అంశంగా మారుతోందని ఆయనన్నారు. రాజేంద్రనగర్‌లోని పిజెటీఎయూ ఆడిటోరియంలో మంగళవారం ప్రారంభమైన 'ఫార్మ్ ఇంప్లిమెంట్స్ అండ్ మిషనరీ' 39వ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

పిజెటిఎయు అఖిల భారత వ్యవసాయ పనిముట్లు, యాంత్రికీ కరణ సమన్వయ పరిశోధనా ప్రాజెక్టు, ఐసీఎఆర్ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్, భోపాల్ మూడు రోజులపాటు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాయి.

వ్యవసాయ యాంత్రీకీరణలో కొత్తకొత్త పద్ధతులు వస్తున్నా యన్నారు. 2047 వికసిత్ భారత్ నాటికి యువతని వ్యవసాయం వైపు ఆకర్షితుల్ని చేసేందుకు అగ్రికల్చరల్ ఇంజినీరింగ్‌కు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని జానయ్య సూచించారు. వ్యవసాయ విద్యలో అమ్మాయిల శాతం రోజురోజుకి అధికమవుతుందని ఆయన తెలిపారు. అగ్రి రోబోటిక్స్ వంటి కొత్తకొత్త టెక్నా లజీలపై ఎఐసిఆర్‌పిలు ప్రారంభించాలని, అందులో తెలంగాణను భాగస్వామిగా చేయాలని డాక్టర్ జానయ్య ఐసీఎఆర్ అధికారుల్ని కోరారు. వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రికల్చర్ ఇంజనీరింగ్) డాక్టర్ ఎస్ ఎన్ ఝా అన్నారు. ఈ అంశంపై ప్రధాని ప్రత్యేక సమీక్ష చేశారన్నారు.

వ్యవసాయం రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశం అయినందున రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు రాష్ట్ర వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌కు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఇప్పటికే అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు లేఖలు రాశారని తెలిపారు, అధునాతన టెక్నాలజీలను ఉపయోగించినప్పుడే ఉత్పత్తి ఉత్పాద కతలు అధికమవుతాయనీ, యువత సాగువైపు ఆకర్షితులవుతారని అభిప్రాయపడ్డారు. అనంతరం వివిధ ప్రచురణలను విడుదల చేశారు.



ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం పోటెత్తిన మహిళలు.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 450

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 7, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 450 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 150 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 119 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 68 దరఖాస్తులు ఇతర శాఖలకు సంబంధించి 113 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి, ప్రజా పాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రభుత్వ హైస్కూళ్లలో పూర్తికాని టెన్త్ సిలబస్!

**ఇప్పటి వరకు 80 శాతమే పూర్తి**

**కెజిబివి, మోడల్ స్కూళ్లల్లో కేవలం 70 శాతం కూడా దాటలేదు**

**10వ తేదీకి పూర్తి చేయాలని ఆదేశం**

**100 శాతం ఉత్తీర్ణతకు ప్లాన్ ఇచ్చిన పాఠశాల విద్యా శాఖ**

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 10వ తరగతి సిలబస్ ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో 80 శాతం సిలబస్సే పూర్తి కాగా.. ఇక కేజీబీవీ, మోడల్ స్కూల్స్‌లో 70 శాతం కూడా పూర్తి కాలేదు. నిన్నటి వరకు సుమారు నెలరోజులపాటు సమగ్ర శిక్ష ఉద్యోగులు, సిబ్బంది సమ్మెలో ఉన్న కారణంగా నవంబర్ వరకు జరగాల్సిన సిలబస్సే పూర్తయింది.

ఇంకా 30 శాతం సిలబస్ పూర్తి కావల్సి ఉంది. ఇప్పటికే ఎస్ఎస్‌సీ పరీక్ష ఫీజు గడువు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రంలో సుమారు 5.08 లక్షల మంది ఫీజు చెల్లించినట్టు అధికారులు చెబుతున్నారు. వాటిలో సుమారు 2.30 లక్షల మందికిపైగా విద్యార్థులు ప్రైవేటు స్కూల్స్ నుంచి టెన్త్‌కి హాజరు కానున్నారు. మిగిలిన వారు ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల విద్యార్థులతోపాటు గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ విద్యార్థులుంటారు. సుమారు 6వేల మంది ఎయిడెడ్ విద్యార్థులుండగా.. 11వేలకిపైగా ప్రైవేటు స్టూడెంట్స్ ఉంటారు. గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులు సుమారు లక్ష మంది వరకు ఉంటారు.

కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ నుంచి సుమారు 30వేల మంది విద్యార్థులుంటుండగా.. సుమారు లక్ష మంది విద్యార్థులు ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల నుంచి టెన్త్ పరీక్షలకు హాజరు కానున్నారు. అయితే వారిలో ఇప్పటి వరకు 80 శాతమే సిలబస్ పూర్తయింది. మరో 20 శాతం సిలబస్‌ను పూర్తి చేసి.. ఆ తరువాత వారితో రివిజన్ చేయించి విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి పాఠశాల విద్య కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా ఈ నెల 10లోపు టెన్త్ సిలబస్‌ను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య శాఖ డీఈవోలు, ఎంఈవోలను ఆదేశించింది. దీంతోపాటు 10వ తరగతి విద్యార్థులకి స్పెషల్ క్లాసులను నిర్వహించాలని సూచించింది. ప్రత్యేకంగా విద్యార్థులు వెనుకబడి ఉన్న గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.

స్పెషల్ క్లాసులను నిర్వహించి ఉత్తీర్ణతను పెంచేలా చూడాలని.. 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్లాన్‌ను రూపొందించుకోవాలని ప్రత్యేకంగా ప్రధానోపాధ్యాయులు దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఫిబ్రవరి, మార్చిలో ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఈ నెల 11 నుంచి 17 వరకు సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నాయి. 18 శనివారం, 19 ఆదివారం ఉన్నాయి. అంటే ఈ నెల 20 నుంచి తిరిగి పాఠశాలలు రెగ్యులర్‌గా జరగనున్నాయి. మార్చి 21 నుంచి వార్షిక పరీక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మిగిలి ఉన్నది సెలవులన్నీ పోనూ కేవలం 45 రోజులు మిగిలి ఉన్నాయి. ఈ 45 రోజుల్లోనే సిలబస్‌ను పూర్తి చేయాలి.. రివిజన్‌ను నిర్వహించాలి.. తద్వారా విద్యార్థులను ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షలకు సిద్ధం చేసి వారిలో ఉత్తీర్ణతను పెంచేలా చూడాల్సి ఉంటుంది.

# ఏడుకు పెరిగిన హెచ్‌ఎంపివి వైరస్ కేసులు

**న్యూఢిల్లీ, జనవరి 7:** ప్రపంచాన్ని మళ్లీ హడలెత్తిస్తున్న శ్వాసకోస వైరస్ హెచ్‌ఎంపివి కేసులు దేశంలో ఏడుకు పెరిగాయి. తాజాగా నాగపూర్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. రెండు కర్ణాటక, ఒకటి అహ్మదాబాద్, చెన్నై, సేలమ్‌లలో రెండు కేసులు నమోదుకావడంతో దేశంలో మొత్తం హెచ్‌ఎంపివి వైరస్‌కేసుల సంఖ్య ఏడుకు పెరిగింది. శ్వాసకోసానికి సంబందించిన ఈ వైరస్ ఫ్లూ లక్షణాలతోనే ఉంటుందని భయపడవద్దని జాగ్రత్తలతో కట్టడిచేసుకోవచ్చని కేంద్ర రాష్ట్రాల వైద్యఆరోగ్యశాఖలు విస్తృత అవగాహన కల్పిస్తున్నాయి. ఐసిఎంఆర్ అయితే హెచ్‌పివి ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతోందని భారత్‌లో అంత తీవ్రత లేదని అయినా భయపడాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. రాష్ట్రాలు వెంటనే శ్వాసకోస రుగ్మతలకు సంబంధించి నిఘా పెంచాలని, ఐఎల్ఐ సారి వంటివాటిపై అవగాహన పెరగాలని సూచించింది. సమాచారం, అవగాహన, ప్రచారం వంటివి చేపట్టాలని కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. కళ్లను తాకవద్దని, ముక్కు, నోరు వంటి వాటిని చేతులు శుభ్రంచేసుకుని మాత్రమే తాకాలని హెచ్‌ఎంపివి ఉన్నవారితో దూరంగా కొనసాగాలని నోరు,ముక్కు మూసుకోవాలని అంటే మాస్క్‌ల ధారణ తప్పనిసరి అని కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. మాస్క్‌ల వినియోగంవల్ల దగ్గుతో వచ్చే తుంపర్లను నివారించవచ్చని వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ మాట్లాడుతూ ఎన్నికేసులు పెరుగుతున్నాయన్నది అనవసరమని ముందు వైరస్ వ్యాప్తిని కట్టడిచేయడమే లక్ష్యంగా ఉండాలన్నారు. ఇతర వైరస్‌ల తరహాలోనే శీతాకాలంలో వస్తున్న ఈ వైరస్‌కు భయపడాల్సినపనిలేదన్నారు. కేవలం మూడుశాతం మాత్రమే శ్వాసకోశ వ్యాధుల్లో హెచ్‌ఎంపివి పాజిటివ్ వస్తున్నాయని డబ్ల్యుహెచ్‌ఒ మాజీ శాస్త్రవేత్త అన్నారు. భారత్‌లో గతంనుంచే ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని, చైనాలో వచ్చిందని తెలియడంతో ఇపుడు ప్రజలు భయపడుతున్నారని కరోనా అన్న భయాలు ఇంకా కొనసాగుతున్నాయని స్వామినాథన్ అన్నారు.




# పివి పుట్టిన గడ్డపై నవోదయ విద్యాలయం

**సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయం మంజూరు చేయండి**

**ప్రతి మండలంలో పిఎంశ్రీ కింద రెండు పాఠశాలలను స్థాపించాలి**

**కరీంనగర్‌లో సాంకేతిక యూనివర్సిటీని నెలకొల్పాలి**

**కేంద్ర విద్యాశాఖ మంత్రికి బండి సంజయ్ వినతి**

**సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రధాన్**

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పివి నర్సింహారావు జన్మించిన వంగరలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. దీంతోపాటు సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణలో కొత్తగా 18 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అయితే అందులో సిద్దిపేట జిల్లా అంశం ప్రస్తావన లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని బండి సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన బండిసంజయ్ సిద్దిపేటలోని హుస్నాబాద్ నియోజకవర్గం వంగరలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, అందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ప్రధానమంత్రి శ్రీ స్కీమ్ కింద స్థాపించాలని అభ్యర్థించారు. ఈ స్కీం కింద ఎంపికైన ప్రతి పాఠశాలకు రూ.40 లక్షల చొప్పున నిధులు మంజూరవుతాయని, తద్వారా ఆయా పాఠశాలలను సమగ్రాభివృద్ధి చచేసే అవకాశం ఏర్పడనుందని వివరించారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో టెక్నికల్ యూనివర్సిటీ స్థాపించాలని కోరుతూ బండి సంజయ్ కేంద్ర మంత్రికి మరో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ యూనివర్సిటీ అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలో నైపుణ్య అభివృద్ధి, టెక్నికల్ విద్యను ప్రోత్సహించడానికి యూనివర్సిటీ కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అధునాతన విద్యాసంస్థల కొరతను తీర్చడం ద్వారా యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందించేందుకు దోహద పడుతుందన్నారు. ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ ప్రాజెక్ట్ అత్య వసరమని పేర్కొన్నారు. బండి సంజయ్ వినతి పట్ల సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కరీంనగర్ టౌన్, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్, మనకొండూర్, తిమ్మాపూర్, గన్నేరువరం, గంగాధర, రామడుగు, చొప్పదండి, చిగురుమామిడి, హుజూరాబాద్, వీనవంక, సైదాపూర్, జమ్మికుంట, ఎల్లందకుంట, శంకరపట్నం మండలాల్లో పిఎంశ్రీ కింద పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు.

# బుద్ధభవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్

## ఏర్పాటుపై జిఓ జారీ.. ఎస్‌హెచ్‌ఒగా ఎసిపి

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు కొత్తగా ఏర్పాటు చేసిన హైడ్రా విభాగంలో నూతనంగా ఏర్పడనున్న పోలీసు స్టేషన్‌కు సంబంధించి హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. హై డ్రా పోలీసు స్టేషన్‌కు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఎసిపి వ్యవహరిస్తారు. ఆయనకు డిప్యూటీలుగా 10 మంది ఇన్‌స్పెక్టర్లు, 20 మంది ఎస్ఐలు మరో 50 మందికి పైగా ఇతర సిబ్బంది నియమితులు కానున్నారు. హైడ్రాకు భారీగా సిబ్బందిని సర్కారు మంజూరు చేసినా కొందరిని మాత్రమే కేటాయించింది. ఇందులో కొందరు ఇప్పటికే చేరగా మరికొందరిని ఆయా విభాగాల అధికారులు రిలీవ్ చేయక పోవడంతో అక్కడే కొనసాగుతున్నారు. హైడ్రాకు మంజూరైన సిబ్బంది వారం పది రోజుల్లో చేరే వీ లుందని సమాచారం. కాగా హైడ్రా పోలీసు స్టేషన్ ఈ విభాగం ప్రధాన కార్యాలయం వున్న బుద్ద భవన్‌లోనే ఏర్పాటు కానుంది. ఇక్కడి నుంచే హైడ్రా పోలీసు స్టేషన్ కార్యకలాపాలు సాగనున్నాయి. చెరువులను ఆక్రమించే వారితో పాటు ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేసే వారిపై ఇకముందు హైడ్రా పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదవుతాయి.

# దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించిన ప్రజ్ఞాశాలి పివి

**గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ**

**ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావుకు పి.వి.నరసింహారావు స్మారక పురస్కారం ప్రదానం**

**కాళోజీ తరపున గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ నుండి అవార్డు అందుకున్న ప్రముఖకవి డా. నలిమెల భాస్కర్**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 7, ప్రభాతవార్త:** భారతదేశాన్ని పలు అద్భుత సంస్కరణలతో అభివృద్ధిపథకంలో పరుగులు తీయించిన బహుముఖ ప్రజ్ఞాశాలి పి.వి.నరసింహారావు అని గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. సోషలిస్టు భావాలు కలిగిన పి.వి.నరసింహారావు 16 ప్రపంచభాషల్లో అనర్గళంగా మాట్లా డగల ధీరుడని కొనియాడారు. పి.వి.నరసింహారావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో భారతదేశ పూర్వ ప్రధానమంత్రి భారతరత్న పి.వి.నరసింహారావు జ్ఞాపకార్థం ఫౌండేషన్ నెలకొల్పిన పి.వి.నరసింహారావు స్మారక పురస్కార ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ విశిష్ట అతిథులు తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎంపి తిక్కవరపు సుబ్బరామిరెడ్డి, మాజీ ఎంపి కె.వి.పి.రామచంద్రరావు, సర్వార్థ సంక్షేమ సమితి ఛైర్మన్ పి.వి.మనోహర్‌రావు, పి.వి.గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ పి.వి.ప్రభాకర్‌రావు, ఎన్.వి.సుభాష్, పి.వి.శరత్‌బాబు, రక్షణశాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ మల్లవరపు బాలలత, మావన హక్కుల సంఘం మాజీ కమిషనర్ పి.విజయబాబు తదితరులతో కలిసి పి.వి.నరసింహారావు స్మారక పురస్కారాన్ని తెలంగాణ ఆత్మ ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు మరణానంతరం కాళోజీ తరఫున ఆయన శిష్యుడు ప్రముఖ కవి, రచయిత, అనువాదకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. నలిమెల భాస్కర్ దంపతులను ఘనంగా సత్కరించి పి.వి. నరసింహారావు స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. గడ్డం ప్రసాద్‌కుమార్ నరసింహారావు ఆర్థిక విద్యావ్యవస్థల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చారని, అందరి చెంతకు విద్యను తీసుకొచ్చారన్నారు. ఆనాటి నిజాం నిరంకుశ పాలనను ఎండగడుతూ కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఒకరినొకరు ఆత్మీయంగా గౌరవించుకునేవారని వివరించారు. అనంతరం మిగతా అతిథులు పి.వి., కాళోజీల గురించి ప్రసంగించారు.



డా. నలిమెల భాస్కర్ దంపతులకు కాళోజీ నారాయణరావు తరఫున పి.వి. నరసింహారావు స్మారక పురస్కారాన్ని అందజేస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, శాసనసభాపతి జి.ప్రసాద్‌కుమార్, టి.సుబ్బరామిరెడ్డి, కెవిపి., మనోహర్‌రావు, ప్రభాకర్‌రావు తదితరులు

# ప్రముఖ చిత్రకళాకారుడు పద్మశ్రీ జగదీష్ మిట్టల్ కన్నుమూత



జగదీష్ మిట్టల్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 7, ప్రభాతవార్త:** ప్రముఖ కళాకారుడు, పద్మశ్రీ జగదీష్ మిట్టల్(99) మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన 1925 సెప్టెంబర్ 16న ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో జన్మించారు. జగదీష్ మిట్టల్ చిత్రకారుడు, కళా చరిత్ర కారుడు అయిన జగదీష్ మిట్టల్ కళాభవన్, విశ్వభారతి, శాంతినికేతన్ నుండి ఫైన్‌ఆర్ట్స్‌లో డిప్లొమా పూర్తిచేసి, 1953 నుండి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అనేక పుస్తకాలు, కథనాలు రచించిన జగదీష్ మిట్టల్ భారతదేశంలోని అనేక విశ్వ విద్యాలయాల ఆధ్వర్యంలో అనేక ఉపన్యాసాలను అందించారు. భారతీయ కళపై జరిగిన జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్న జగదీష్ మిట్టల్ 1976లో హైదరాబాద్‌లో అతని భార్య కమల మిట్టల్ పేరుతో కలసి జగదీష్ మరియు కమల మిట్టల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ ఆర్ట్ పేరుతో ఒక పబ్లిక్ ట్రస్ట్‌ను ఏర్పాటుచేశారు. అగర్వాలా సమాజ్ ద్వారా కళారత్న అవార్డును, సనాతన ధర్మ ట్రస్ట్ హైదరాబాద్ వారిచే ప్రతిభా పురస్కారం, బుద్ధ్వీర్ అవార్డు, లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న జగదీష్ మిట్టల్ కళారంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1990 జనవరి 26న ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది.

**సిఎం రేవంత్‌రెడ్డి సంతాపం**

నగరానికి చెందిన కళా చరిత్రకారుడు మిట్టల్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. భారతీయ కళలు, వారసత్వాన్ని పరిరక్షించడానికి, వాటిని ప్రోత్సహించడానికి జగదీష్ మిట్టల్ చేసిన అపారమైన కృషి అమూల్యమైనదని పేర్కొన్నారు.

## నేపాల్-టిబెట్ సరిహద్దుల్లో

# వణికించిన భూకంపం

>> 93 కిమీ దూరంలో ఉన్న లబుచె ప్రాంతంలో మంగళవారం ఉదయం 6.35 గంటలకు ఈ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కిమీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేపాల్ అధికారులు వెల్లడించారు. కొన్ని క్షణాలుపాటు తీవ్రస్థాయిలో ప్రకంపనలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ భూకంపం తర్వాత టిబెట్ రీజియన్‌లో మరో రెండుసార్లు ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వీటి తీవ్రత 4.7, 4.9గా నమోదనట్లు అధికారులు వెల్లడించారు. భూకంప కేంద్రం ఉన్న టిబెట్ ప్రాంతంలో పలు భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు సమాచారం.

ఈ ప్రకంపనల ప్రభావం భారత్‌లోని ఉత్తరాది రాష్ట్రాలపైనా కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్, పశ్చిమబెంగాల్, బీహార్‌సహ పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్లు సమాచారం. అటు చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ ప్రకంపనలు సంభవించాయి. చైనాలో భూకంప తీవ్రత 6.8గా నమోదయింది. నేపాల్‌లో భారీ భూకంపాలు తరచూసంభవిస్తాయి. 2015ఏప్రిల్‌లో ఇక్కడ 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా సుమారు 9 వేలమందిప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుత భూకంప తీవ్రత రిక్టర్‌స్కేలుపై 7.1గా ఉందని అమెరికా జియాలాజికల్‌సర్వే సెంటర్ వెల్లడించింది. భూకంపం ఉదయం స్థానిక కాలమానంప్రకారం 9.5 గంటలకు సంభవించింది.

6.2 మైళ్లలోతున వచ్చిందని అంచనావేసారు. నేపాల్ రాజధాని ఖాట్మండుతోపాటు ఉత్తరభారతావనిలోని పలు ప్రాంతాల్లోప్రత్యేకించి బీహార్‌లోపలు ప్రాంతాలు వణికాయి. బీహార్‌లోని పాట్నా, మధుబని, షియోహార్, ముంగేర్, సమస్తిపూర్, ముజఫరాపూర్, కటిహార్, దర్భంగా, పశ్చిమ చెంపారన్, తూర్పు చంపారన్, మరికొన్ని జిల్లాలో భారత్‌నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో తీవ్రస్థాయి ప్రకంపనలు సంభవించాయి. ప్రత్యేకించి కతిహార్, పూర్నియా, షియోహార్, దర్భంగా సమస్తిపూర్‌లలోని ప్రజలు వీధుల్లోకి పరుగులు తీసారు.

ఎవరెస్ట్ పర్వత ప్రాంతాలకు సంబందించి ఉన్న టిబెట్‌ప్రాంతంలోని అత్యున్నతస్థాయిలో ఇక్కడ 62 వేలమంది నివసిస్తున్నారు. ఇదిచైనావైపునకు ఉంది. మంగళవారం సంభవించిన భూకంపం 200 కిలోమీటర్లమేర ప్రభావంచూపించింది. ఈభూకంపంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పూర్తిస్థాయిలో అన్వేషణ, రక్షణ చర్యలు జరగాలని ఆదేశించారు.

# బిపిఎస్‌సి పిటిషన్ విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ!

**న్యూఢిల్లీ, జనవరి 7:** బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అభ్యర్థులు భారీ ఎత్తున నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. వ్యవహారంపై దాఖలు చేసిన పిటిషన్ విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీనిపై పాట్నా హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. డిసెంబర్ 13న బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న వార్తలు మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. బిపిఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో వేలాది మంది అభ్యర్థులు పాట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. ప్రిలిమినరీపరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాగా పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో అభ్యర్థులు ఆందోళనల్ని ఉధృతం చేయగా వారిని చెదరగొట్టేందుకు పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి లాఠీచార్జి చేశారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిషోర్ విద్యార్థులకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ జనవరి 2న ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో గత నాలుగు రోజులుగా ప్రశాంత్ కిశోర్ చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు.

# బిజెపి కార్యాలయం ముట్టడి

>> సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అనంతరం రెండోసారి కూడా నాంపల్లి వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బిజెపి నేతలు గాంధీభవన్‌ను ముట్టడించేందుకు యువమోర్చా కార్యకర్తలు బయలుదేరారు. ఈ క్రమంలో గాంధీభవన్‌కు దూసుకుని వెళ్లారు. ఈక్రమంలో గాంధీభవన్ వద్ద ఏర్పాటు చేసిన ఫెక్సీలను బిజెపి నేతలు చించివేశారు. ఈక్రమంలో పోలీసులు వారిని అడ్డుకునే క్రమంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పరిస్థితులను అదుపులోకి తీసుకుని వచ్చేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఈ క్రమంలో పలువురు బిజెపి కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రెండు పార్టీ కార్యాలయం వద్ద పోలీసు బలగాలు మోహరించి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి**

హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి ఘటనపై తెలంగాణ పిసిసి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు టిపిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించారు. నిరసనలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండాలన్నారు. ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ నేత వ్యాఖ్యలను ఖండించాల్సిందేనని, కానీ మరో పార్టీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి మాత్రం సరికాదన్నారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్‌ను హెచ్చరించారు.

**బిజెపి కార్యాలయంపై దాడిపై మండిపడిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

బిజెపి రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ, రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యాలయంపై దాడిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎంపిలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, డికె అరుణ, డా.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావుతో పాటు పలువురు నేతలు ఖండించారు.

# డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల విధానం ప్రకటన

**కొత్త మోటార్ వెహికల్ చట్టం సవరణపై చర్చ**

**ఢిల్లీలో కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీ సమావేశం**

**మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు పాల్గొన్న రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు**

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నిర్వహించిన 42వ రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మంత్రి పలు అంశాలపై చర్చించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఢిల్లీలో కేంద్ర ఉపరితల రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ అధ్యక్షతన రాష్ట్రాల రవాణా శాఖ మంత్రుల సమావేశంలో తెలంగాణ తరఫున రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సమావేశంలో తెలంగాణ రవాణా శాఖ అమలు చేస్తున్న పాలసీలపై మంత్రి వివరించారు. గత సంవత్సరం సెప్టెంబర్ 30న జీవో తీసుకొచ్చిన సారథి వాహన్ సాఫ్ట్‌వేర్‌లను అమలు చేయడానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. సారథి డేటా పోర్టింగ్‌తో పాటు డ్రైవర్ లోకేషన్‌లో సారథిని ప్రారంభించిన తర్వాత వాహనం యొక్క డేటా పోర్టింగ్‌ను ప్రారంభించాలని ఎన్ఐసీను అభ్యర్థించిందన్నారు. సికింద్రాబాద్ రవాణా శాఖ కార్యాలయంల పరీక్షించిన తర్వాత సారథి అప్లికేషన్ మే 2025 మొదటి వారంలో వాహన్ సారథి రాష్ట్రంలో అందుబాటులోకి వస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం గత సెప్టెంబర్ 30న స్క్రాపింగ్ పాలసీ తీసుకొచ్చింది. వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ (ఆర్‌వీఎస్‌ఎఫ్) మరియు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లు (ఏటీఎస్) అమలు చేయడం ద్వారా వాహనాల జీవిత కాలాన్ని దశలవారీగా తొలగించడం, రహదారి భద్రతను పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని ప్రోత్సహించడం. 2 ఆర్‌వీఎస్‌ఎఫ్ కేంద్రాలు ఆమోదించబడ్డాయన్నారు. కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానం దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ తీసుకొచ్చింది. హైదరాబాద్ (జీహెచ్‌ఎంసీ) నగర పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరుతున్నాయి. వాహనాల నుంచి వెలువడే వాయు, శబ్ద కాలుష్యం తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలకు 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాల వ్యవధిలో 2026 డిసెంబర్ 31 వరకు రాయితీలు వర్తించనున్నాయి. చిన్న వయస్సులోనే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని డిపార్ట్‌మెంట్ నిర్ణయించింది. చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటుకు 52 పాఠశాలలు ముందుకు వచ్చాయి. ఈ జాతీయ రహదారి భద్రతా మాసంలో ఈ చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేయనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ టూల్స్ ఉపయోగించి మహిళా ప్రయాణీకుల భద్రత మరియు భద్రతను నిర్ధారించడానికి తెలంగాణలో వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ అమలు చేయబడుతుందన్నారు. వాహనాల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని మొత్తం 21 డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లు పారదర్శకంగా సాంకేతికతతో నడిచే పరీక్ష కోసం ఆటోమేషన్ కోసం ప్రణాళిక చేయబడుతున్నాయన్నారు. మేడ్చల్ ప్రాంతంలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని రవాణా శాఖ సేకరించింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్నందున డ్రైవర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. కొత్తగా ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్లు(ఏఐటీపీ) నిబంధనలను ప్రవేశపెట్టడానికి ముందు, రాష్ట్రంలో తిరుగుతున్న ఆల్ ఇండియా టూరిస్ట్ బస్సుల నుండి ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారు రూ. 83 కోట్ల పన్ను ఆదాయం వచ్చేదని.. ప్రస్తుతం ఆల్ ఇండియా టూరిస్ట్ వాహనాల ద్వారా దాదాపు రూ. 23 కోట్లు మాత్రమే అందుతోందన్నారు. తెలంగాణలో జీవిత పన్ను రేట్లు మోటారు సైకిళ్లకు 12శాతం, వాహనం ధరను బట్టి కార్లకు 13శాతం నుండి 18శాతం వరకు ఉంటాయన్నారు. ప్రస్తుతం తాము ఎన్వోసీ పొందిన తర్వాత ఇతర రాష్ట్రాలకు తరలించబడిన వాహనాల విషయంలో దామాషా ప్రకారం లైఫ్ టాక్స్ రీఫండ్ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు.

# విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడండి

## ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** వేసవి కాలం రానున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ విద్యుత్ సౌధలో మంగళవారం వేసవి విద్యుత్ సరఫరాకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఏర్పడే డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులు ఇబ్బందులు పడకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో యాసంగి పంటల సీజన్, మరోపక్క వేసవి రాబోతున్న నేపథ్యంలో నాణ్యమైన, నమ్మదగిన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు కృషి చేయాలని జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ అధికారులు, ఫీల్డ్ ఇంజనీర్లను ఆదేశించారు. ఇదే సమయంలో 33 కెవి, 11 కెవి విద్యుత్‌కు సంబంధించిన సరఫరా అంతరాయాలను సాధ్యమైనంత వరకూ తగ్గించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏదైనా ఫీడర్‌లో బ్రేక్‌డౌన్స్‌లు ఏర్పడినట్లయితే సెంట్రలైజ్డ్ బ్రేక్‌డౌన్ సిబ్బంది అక్కడికి చేరుకుని లోపాలను సరిదిద్ది, సాధారణ విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. అన్ని వర్గాల వినియోగదారులకు వాల్యూ యాడెడ్ సేవలను విస్తరింప చేయడంలో ఎలాంటి లోపం ఉండకూడాదని తేల్చిచెప్పారు. అలాగే హైదరాబాద్‌లోని ట్రాన్స్‌కో సెంట్రల్ స్టోర్స్‌తో పాటు, రాష్ట్రంలోని ఇతర ప్రదేశాల్లోని మరో రెండు మెటీరియల్ స్టోర్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు.



ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో..

# స్టార్ ప్లేయర్లకు ఛాన్స్

ఈ జట్టుకు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్

శ్రేయస్ అయ్యర్, షమీ పునరాగమనం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వరల్ట్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కు చేరడంలో విఫలమైన భారత్ జట్టుకు మరో కఠిన సవాలు ఎదురుకానుంది. పాకిస్థాన్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికలగా హైబ్రిడ్ మోడల్‌లో జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనేందుకు టీమిండియా సిద్ధమవుతోంది. 50 ఓవర్ల ఫార్మాట్‌లో జరగనున్న ఈ మెగా ఈవెంట్లో టీమిండియా రన్నరప్ హోదాలో భారత్ బరిలోకి దిగనుంది. ఈ ఐసీసీమెగా టోర్నీ ఫిబ్రవబ్రరి 19 నుంచి షూరూ కానుంది. టీమిండియా తమ మ్యాచ్‌లన్నింటినీ దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఆడనుంది. ఈ మెగా టోర్నీలో టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఆ తర్వాత ఫిబ్రవబ్రరి 23న దాయాది పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇక ఈ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టులో ఎవరు ఉండాలనేదానిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు నిమగ్నమయ్యారు. ఇప్పటికే వరల్ట్ డెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు వెళ్లకుండానే వెనుదిరిగి పరాభవం చెందిన భారత జట్టు విషయంలో ఇప్పుడు ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈ జట్టులో ఎవరిని, ఏ స్థానంలో వినియోగించాలనే దానిపై దృష్టిసారించి, ఆ దిశగా కసరత్తు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ మెగా ఈవెంట్లో పాల్గొనే ఆయా దేశ క్రికెట్ బోర్డులు తమ జట్ల వివరాలను ఈ నెల 12 నాటికి ఐసీసీకి సమర్పించాల్సి ఉంది. ఈ క్రమంలో ఐసీసీ నిర్దేశించిన గడువుకు ఒక రోజు ముందుగానే ఈ నెల 11 నాటికే భారత జట్టును ప్రకటించేందుకు బిసిసిఐ సిద్ధమవుతోంది. బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా నుంచి వచ్చిన వెంటనే జట్టు ఎంపికను ఫైనల్ చేయనున్నట్లు సమాచారం. మరోపక్క ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు, ఛాంపియన్స్ ట్రోఫీకి ఒకేసారి భారత జట్లను బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండు భారత్ జట్లకు కెప్టెన్‌గా రోహిత్ శర్మనే కొనసాగిస్తుండగా, ఇంగ్లండ్ మ్యాచ్‌కు మాత్రం మరొకరు శ్రేయస్ య్యర్‌కు ఛాన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

అదేవిధంగా గత కొంతకాలంగా జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్న మహ్మద్ షమీ కూడా ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడనున్నట్లు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. అంతకంటే ముందు స్వదేశంలో జరగనున్న ఇంగ్లండ్‌తో వైట్‌బాల్ సిరీస్‌లతో షమీ పునరాగమనం చేసే వీలుంది. ఇంగ్లీష్ జట్టుతో టీ20 లేదా వన్డే సిరీస్‌కు ఈ వెటరన్ ఫాస్ట్ బౌలర్‌ను ఎంపిక చేయనున్నారు. మరోవైపు మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు సైతం సెలక్టర్లు తిరిగి పిలుపు నివ్వనున్నట్లు వెల్లడవుతోంది. అయ్యర్ ప్రస్తుతం దేశవాళీ క్రికెట్లో దుమ్ములేపుతున్నాడు. ఈ క్రమంలోనే సెలక్టర్లు అతడిని తిరిగిజట్టులోకి తీసుకోవాలని సెలక్టర్లు భావిస్తున్నారు.




టెస్టు ర్యాంకింగ్స్‌లో..

# టీమ్ఇండియా ధమాల్

మూడో ప్లేస్‌కు దిగజారిన పరువు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమ్ఇండియా పరువు దిగజారింది. ఇటీవలే జరిగిన బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో ఆతిథ్య ఆస్ట్రేలియా చేతిలో 1-3 తేడాతో ఓటమి పాలైన టీమ్ ఇండియా, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 3వ స్థానానికి దిగజారింది. ఈ క్రమంలో 9 ఏళ్ల తర్వాత టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్2 నుంచి భారత్ నిష్క్రమించి మూడో స్థానానికి పరిమితమైంది. అయితే ఆడిన చివరి 8 టెస్టు మ్యాచ్‌ల్లో భారత్ ఏకంగా ఆరింటిలో ఓటమి పాలవ్వడం వల్ల వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. ఇక సౌతాఫ్రికా జట్టు వరుసగా ఏడు టెస్టు మ్యాచ్ విజయాలు సాధించడం వల్ల ఆ జట్టు ర్యాంక్ మెరుగుపడడానికి దోహదపడింది. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికా 2-0తో గెలవడం వల్ల ఆ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. 112 రేటింగ్ పాయింట్లతో సౌతాఫ్రికా ఇప్పుడు భారత్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంది. ఇక 126 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా 112 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. 2016 తర్వాత తొలిసారిగా 109 రేటింగ్ పాయింట్లతో టెస్టు టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ మూడో స్థానానికి దిగజారింది. 106 పాయింట్లతో ఇంగ్లాండ్ నాలుగో స్థానంలో, 96 పాయింట్లతో న్యూజిలాండ్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాయి. 87 పాయింట్లతో శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. పాకిస్థాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ ఆ తర్వాతి వరుస స్థానాల్లో నిలిచాయి. కాగా పాకిస్థాన్‌తో జరిగిన కేప్‌టౌన్ టెస్టులో సఫారీ జట్టు అద్భుత విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా దూసుకొచ్చింది. డబ్ల్యూటీసీ 2023-25 సైకిల్‌లో దక్షిణాఫ్రికా 69.44 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఆసీస్-శ్రీలంక మధ్య జరగనున్న టెస్టు సిరీస్ ఫలితం తర్వాత డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై క్లారిటీ రానుంది.

తొలి ఖో ఖో వరల్డ్ కప్‌కు

# రంగం సిద్ధం

13 నుండి 19 వరకు టోర్నీ

**ఢిల్లీ:** భారత్ వేదికగా ఖోఖో మొట్టమొదటి వరల్డ్ కప్ టోర్నమెంట్ జరగనుంది. ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఢిల్లీ వేదికగా ఈ నెల 13వ తేదీ నుండి 19వ తేదీ వరకూ దీనికి సంబంధించిన మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ గ్రామీణ క్రీడ మెగా ఈవెంట్‌లో పురుషుల విభాగంలో చిరకాల ప్రత్యర్థుల మధ్య ఈ నెల 13వ తేదీన జరిగే తొలి మ్యాచ్‌తో ప్రపంచ కప్‌కు తెరలేవనుంది. ఆ రోజు భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్‌లో ఈ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంతో పాటు, గ్రేటర్ నోయిడాలోని ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకూ లీగ్ దశ మ్యాచ్‌లు జరగనున్నాయి. 17వ తేదీన నాలుగు క్వార్టర్ ఫైనల్స్ పోటీలు నిర్వహిస్తారు. మరుసటి రోజే 18వ తేదీన సెమీ ఫైనల్స్, ఇరు విభాగాల్లో 19వ తేదీన జరిగే ఫైనల్స్‌తో టోర్నీ ముగియనుంది. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచంలోని 24 దేశాలకు చెందిన 41 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో 21 పురుష జట్లు ఉండగా, మరో 20 మహిళా టీమ్‌లు ఉన్నాయి. పోటీల ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వ హించాలని ఇంటర్నేషనల్ ఖో ఖో ఫెడరేషన్ నిర్ణయించింది. ఇప్పటికే ఈపోటీల నిర్వహణకు సంబంధించిన అధికారిక లోగోలు లేజస్, తారా మస్కట్‌లతో పాటు, మెన్స్ కప్ ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ క్రీడల్లో 615 మంది ప్లేయర్లు, 125 మంది సహాయ సిబ్బంది పాల్గొనున్నారు. అంతర్జాతీయ ఖోఖో ఫెడరేషన్‌తో కలిసి భారత్ ఫెడరేషన్ ఈ వరల్డ్ కప్ నిర్వహించనుంది. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ జరుగుతోంది.





# పాకిస్థాన్‌కు పరాభవం

దక్షిణాఫ్రికాదే రెండో టెస్టు సిరీస్

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డపై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించిన పాక్ క్రికెట్ జట్టు టెస్టు సిరీస్‌లో మాత్రం తేలిపోయింది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో పర్యాటక పాకిస్థాన్ వైట్‌వాష్‌కు గురై పరాభవం పాలైంది. కేప్‌టౌన్ వేదికగా ముగిసిన రెండో టెస్టులో పాక్‌పై 10 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. దీంతో టెస్టు సిరీస్‌ను 260 తేడాతో దక్షిణాఫ్రికా సొంతం చేసుకుంది. కాగా తొలి ఇన్నింగ్స్ లో నిరాశపరిచిన పాక్ ఫాలో ఆన్‌లో మాత్రం అద్భుతమైన పోరాట పటిమను కనబరిచింది. ఓవర్ నైట్ స్కోరు 1 వికెట్ నష్టానికి 213 పరుగులతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్థాన్, ఆఖరికి 122.1 ఓవర్లలో 478 పరుగులకు ఆలౌటైంది. దీంతో సఫారీల ముందు పాక్ కేవలం 58 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంచగలిగింది. పాక్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ షాన్ మసూద్ (251 బంతుల్లో 145 పరుగులు, 17 ఫోర్లు) భారీ సెంచరీతో ఆకట్టుకోగా, ఆఘా సల్మాన్ (95 బంతుల్లో 48 పరుగులు, 5 ఫోర్లు), మొహమ్మద్ రిజ్వాన్ (75 బంతుల్లో 41 పరుగులు, 2 ఫోర్లు), ఆమేర్ జమాల్ (34 పరుగులు, 7 ఫోర్లు) రాణించారు. సఫారీ బౌలర్లలో కగిసో రబడ, కేశవ్ మహరాజ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

ఇక 58 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సౌతాఫ్రికా వికెట్ కోల్పోకుండా 7.1 ఓవర్లలో ఊదిపడేసింది. డేవిడ్ బెడింగ్హమ్ (30 బంతుల్లో 44 పరుగులతో నాటౌట్‌గా, 4 ఫోర్లు, 2 సిక్సు), మార్క్రమ్ (14 నాటౌట్) ధాటిగా ఆడిమ్యాచ్‌ను ముగించారు. కాగా దక్షిణాఫ్రికా తమ తొలి ఇన్నింగ్స్‌లో 615 పరుగుల భారీస్కోరు చేయగా, పాకిస్థాన్ మాత్రం తమ మొదటి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే ఆలౌటైంది. ఈ క్రమంలోనే పాక్ ఫాలో ఆన్ ఆడాల్సి వచ్చింది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో చెలరేగిన రికెల్టన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, మార్కో యాన్సెన్‌కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు దక్కాయి. కాగా దక్షిణాఫ్రికా ఇప్పటికే తమ వరల్ట్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తు ఖారారు చేసుకున్న సంగతి తెలిసిందే. జూన్ 11 నుంచి లార్డ్స్ వేదికగా ప్రారంభం కానున్న తుదిపోరులో ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా తలపడనుంది.

## కొత్త సీజన్‌లో సుమిత్‌కు నిరాశ



**ఢిల్లీ:** కొత్త సీజనులో భారత్ టెన్నిస్ సింగిల్స్ నంబర్ వన్ సుమిత్ నగాల్‌కు నిరాశే ఎదురైంది. ఆడిన రెండు టోర్నమెంట్లలో అతను మెయిన్ డ్రా తొలి రౌండ్‌ను దాటలేకపోయాడు. గత వారం కాన్‌బెర్రా అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఛాలెంజర్-125 టోర్నీలో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించిన నగాల్ న్యూజిలాండ్‌లో మొదలైన ఆక్లాండ్ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలోనూ తొలిరౌండ్‌లో ఓటమి చవిచూశాడు. ప్రపంచ 41వ ర్యాంకర్, అమెరికాకు చెందిన అలెక్స్ మికిల్సన్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 96వ ర్యాంకర్ సుమిత్ నగాల్ 7-6 (10/8), 4-6, 2-6తో పోరాడి ఓడిపోయాడు. 2 గంటల 40 నిముషాల పాటు జరిగిన ఈమ్యాచ్‌లో నగాల్ మూడు డబుల్ ఫాల్ట్‌లు చేశాడు. తన సర్వీస్‌ను ఆరుసార్లుకోల్పోయి, ప్రత్యర్థిసర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్‌చేశాడు. తొలి రౌండ్‌లో ఓడిన నగాల్‌కు 7,295 డాలర్లు (భారత్ కరెన్సీలో 6 లక్షల 25 వేల రూపాయలు) ప్రైజ్ మనీ లభించింది. సుమిత్ నగాల్ తదుపరి ఈ నెల 12 నుండి మెల్‌బోర్న్‌లో మొదలయ్యే సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో బరిలోకి దిగుతాడు.

# ఆటో మొబైల్ సేల్స్‌లో 9% వృద్ధి

**ముంబై, జనవరి 7:** ఆటోమొబైల్ అమ్మకాలు వృద్ధి నమోదైంది. అంతకుముందు యేడాదితో 2024లో 9 శాతం మేర విక్రయాలు పెరిగాయి. ఓవైపు ప్రతికూలతలు ఉన్నా, టూవీలర్, ప్యాసింజర్ వాహనాలకు ఉన్న డిమాండ్ కారణంగా మెరుగైన వృద్ధి నమోదైనట్లు ఆటోమొబైల్ డీలర్స్ సమాఖ్య ఫాడా ప్రభావం. ఈ మేరకు సంబంధిత డేటాను విడుదల చేసింది. 2023 క్యాలెండర్ సంవత్సరంలో 2,39,28,293 యూనిట్లు అమ్ముడవగా.. 2024లో 2,61,07,679 యూనిట్ల మేర అమ్మకాలు నమోదైనట్లు పాడింది. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ ఎన్నికలు, అటు వేసవిలోనూ, వర్షాకాలం లోనూ అసమాన పరిస్థితులను తట్టుకొని మరీ ఆటోమొబైల్ రంగం నిలకడగా రాణించిందని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. గ్రామీణభారతం నుంచి మెరుగైన డిమాండ్, సప్లయ్ చైన్ అవరోధాలు తొలగడం వంటి కారణాల వల్ల మెరుగైన టూవీలర్ అమ్మకాలు నమోదైనట్లు గుర్తించబడ్డాయి. కొత్త ఉత్పత్తులు, నెట్‌వర్క్ విస్తరణ పాసింజర్ వాహనాల అమ్మకాల వృద్ధికి సహాయపడింది. రెండో అర్ధభాగంలో మాత్రం కార్లు పేరుకుపోవడంతో డిస్కౌంట్ వార్ ఏర్పడిందని చెప్పా రు. ఎన్నికలు, సౌకర్యాలపై ఖర్చు తగ్గడం వంటి కారణాల వల్ల వాణిజ్య వాహనాలకు ఆశించిన మేర గిరాకీ ఉంది. భవిష్యత్లో అన్ని విభాగాల్లోనూ మెరుగైన విక్రయాలు నమోదుకావొచ్చని అంచనా వేశారు. 2023లో 38,73,381 ప్యాసింజర్ వాహనాలు అమ్ముడవగా.. 2024లో ఐదు శాతం వృద్ధితో 40,73,843 యూనిట్లు అమ్మడయ్యాయి. టూవీలర్ అమ్మకాల్లో 11 శాతం వృద్ధి నమోదైంది. 2023లో 1,70,72,932 యూనిట్లు అమ్ముడుపోగా, 2024లో 1,89,12,959 యూనిట్లు విక్రయించబడ్డాయి. త్రిచక్ర వాహన అమ్మకాలు 2023లో 11,05,942 యూనిట్లు కాగా, 2024లో 11 శాతం వృద్ధితో 12,21,909 యూనిట్లు అమ్ముడయ్యాయి. ట్రాక్టర్ విక్రయాలు 3 శాతం పెరిగి 8,94,112 యూనిట్లుగా నమోదయ్యాయి. కమర్షియల్ వాహనాల విక్రయాలు ఫ్లాట్‌గా 10,04,856 యూనిట్లు అమ్ముడయ్యాయి. డిసెంబర్ నెలకు సంబంధించి డిసెంబర్ నెలలో మొత్తంగా



ఆటోమొబైల్ రిటైల్ విక్రయాలు 17,56,419 యూనిట్లుగా, టూవీలర్ విక్రయాలు డిసెంబర్ (14,54,353) ప్రత్యక్ష విక్రయాలు 18 శాతం (1,97,742) తక్కువగా నమోదయ్యాయి. ప్యాసింజర్ వాహన విక్రయాలు సైతం 2శాతం క్షీ ణించాయి. 2,99,351 యూనిట్లు అమ్ముడవగా, ఈ యేడాది 2,93,465 యూనిట్లు మాత్రమే విక్రయాలు నమోదయ్యాయి.

# రూ.వెయ్యి కోట్ల ఐపిఓకు బిపిసిఎల్

**ముంబై, జనవరి 7:** భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్), గైల్ అండ్ ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ (ఐజిఎల్) జాయింట్ వెంచర్ మహారాష్ట్ర నేచురల్ గ్యాస్ లిమిటెడ్ (ఎంఎన్‌జిఎల్) రూ.వెయ్యి కోట్ల కంటే పైగా ఇనీసియల్ పబ్లిక్ ఆఫరింగ్‌తో పబ్లిక్ మార్కెట్‌లో ఎంట్రీకి రెడీ అవుతుంది. రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించిన విధంగా బిపిసిఎల్ బోర్డు లిస్టింగ్‌కు ఆమోదం పొందిన తర్వాత ఈ చర్య వచ్చింది.




ఎంఎన్‌జిఎల్ నాచురల్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్లో టాప్ ప్లేస్‌లో ఉండగా, మహారాష్ట్రలో కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ అండ్ పైప్డ్ నేచురల్ గ్యాస్ సప్లయ్ చేస్తోంది. ఈ జాయింట్ వెంచర్ ఈక్విటీ నిర్మాణంలో బిపిసిఎల్ అండ్ గెయిల్ ఒక్కొక్కటి 22.5శాతం వాటా, ఐజిఎల్‌కి 50శాతం మెజారిటీ వాటా, మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి 5శాతం వాటా ఉంది. పుణె, పింప్రి-చింద్వాడ్ అలాగే సమీప ప్రాంతాలతో పాటు ఎంఎన్‌జిఎల్ నాసిక్, సింధుదుర్గ్, రత్నగిరి, సతారా వంటి జిల్లాలకు కూడా విస్తరిస్తోంది. కంపెనీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మార్కెట్‌లో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవాలని చూస్తుంది. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో కొత్త లైసెన్స్ కొనసాగిస్తోంది. ఎంఎన్‌జిఎల్ ఐపిఓ గురించి కొన్ని వివరాలు రావాల్సి ఉండగా, రూ.వెయ్యి కోట్ల వృద్ధి ప్రణాళికలకు నిధులు సమకూరుస్తుందని ఇంకా మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఐపిఓ బిపిసిఎల్, గెయిల్ అండ్ ఐజిఎల్ వంటి ప్రస్తుత వాటా దారులకు జాయింట్ వెంచర్‌లో వారి పెట్టుబడుల నుంచి వాల్యూ అన్‌లాక్ చేసే అవకాశాన్ని కూడా అందిస్తుంది. మంగళవారం బిపిసిఎల్ షేర్ ధర 2శాతానికిపైగా పెరిగింది. బిఎస్‌ఇలో షేరు ఒక్కొక్కటి రూ.287.60 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.290.55 నుంచి ఇంట్రాడేలో ఒక్కో షేరుకు 285.70 రూపాయల కనిష్ట స్థాయికి చేరింది. ఇంకా ఐజిఎల్ షేర్ ధరలు 410-435 రేంజ్‌లో ట్రేడ్ అవుతున్నాయి. గెయిల్, ఐజిఎల్ షేర్లు కూడా గ్రీన్‌లో ట్రేడవుతున్నాయి.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల నేపథ్యంలో దేశీయ సూచీలు ఓ మోస్తరుగా రాణించాయి. సోమవారం భారీ నష్టాల నుంచి ఇన్వెస్టర్ల కాస్త ఊరట కల్పించాయి. ముఖ్యంగా వైరస్‌కు సంబంధించి పెద్దగా ఆందోళన అక్కర్లేదన్న వార్తలు కూడా కొంత సానుకూలతకు కారణమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 234.12 పాయింట్లు పెరిగి 78,199.11 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 91.85 పాయింట్లు లాభపడి 23,707 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ మరో 5 పైసలు క్షీణించి



రూ.85.73గా ఉంది. టాటా మోటార్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. జొమాటో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 76 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2653 డాలర్ల వద్ద కొనసాగింది.

# ఇండోఫార్మా ఎక్విప్‌మెంట్ లిస్టింగ్ భేష్

**ముంబై, జనవరి 7:** ట్రాక్టర్లు, క్రేన్లు, ఇతర వ్యవసాయ పరికరాలను తయారు చేసే ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ షేర్లు మంగళవారం దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ అయ్యాయి. భారీఎత్తున బిడ్లు దాఖలైన తర్వాత కంపెనీ షేర్లు 20శాతం ప్రీమియంతో జాబితా అయ్యాయి. ఇష్యూ ధర రూ.215తో తాజా బీఎస్ఈలో రూ.258.40 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. ఎన్ఎస్ఈలో 19.07శాతం ప్రీమియంతోరూ.256 వద్ద అరంగేట్రం చేశాయి. రూ.250 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఇండోఫార్మ్ ఎక్విప్మెంట్ పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.204215గా కంపెనీ నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 68 షేర్లకు పెట్టుబడి పెట్టారు. ఈ లెక్కన షేర్లు అలాట్ అయినవార్డు లిస్టింగ్‌లో ఒక్కో లాట్‌పై రూ.2,828 లాభం పొందారు. సబ్‌స్క్రిప్షన్‌లో దూసుకెళ్లిన ఐపీఓ లిస్టింగ్‌లో మాత్రం విశ్లేషకుల అంచనాలను అందుకోలేకపోయింది. తక్కువ ప్రీమియంతో లిస్టింగ్ సొంతంచేసుకొని ఇన్వెస్టర్లకు నిరాశ మిగిల్చింది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.78 కోట్లు సమీకరించిన ఈ సంస్థ. సబ్‌స్క్రిప్షన్‌లో భాగంగా తొలి రోజునే 17.70 రెట్ల బిడ్లు అందుకుంది.




చివరి రోజు పూర్తయ్యేసరికి నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 501.65 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోట 242.40 రెట్లు, రిటైల్ పోర్టన్ 101.64 రెట్లు సబ్ స్క్రిప్షన్ అందుకుంది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను పిక్ అండ్ క్యారీ క్రేన్స్ తయారీ కర్మాగారం ప్రయోజనాలను పెంచడం, రుణాల చెల్లింపులు, కంపెనీకి చెందిన ఎన్‌బిఎఫ్‌సి బరోటా ఫైనాన్స్‌లో పెట్టుబడులు, మూలధన అవసరాలకు వినియోగించనుంది.

# వాణిజ్యం

# క్రిప్టో లూజర్లకు రూ.600 కోట్ల ఫండ్

**ముంబై, జనవరి 7:** ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తు తం క్రిప్టో కరెన్సీలకు నిరంతరాయంగా క్రేజ్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయంతో క్రిప్టోలు విజృంభించటం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రముఖ క్రిప్టో ఫ్లాట్ ఫారమ్ కాయిన్ స్విచ్ నుంచి కీలక ప్రకటన వచ్చింది. వాస్తవానికి వాజ్‌రిక్స్ సైబర్ అటాక్ కారణంగా జూలై 2024లో యూజర్లు భారీగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కాయిన్ స్విచ్ కేర్స్ పేరుతో రికవరీ ప్రోగ్రామ్ లాంచ్‌చేసింది. దీని ద్వారా రూ.600 కోట్లను తిరిగి రికవర్ చేయాలనుకుంటున్న వారికి కొత్త ప్రోగ్రామ్ లాంచ్ చేసింది. తాజా చొరవ యూజర్ల నష్టాలను అంచనా వేయడానికి, కాయిన్ స్విచ్‌కి మారేందుకు అనుమతిస్తుంది. ఈ క్రమంలో వాజిరిక్స్ నిధులను విడుదల చేసిన తర్వాత వాటిని యూజర్ల కాయిన్ స్విచ్ ఖాతాలకు బదిలీ చేయనున్నట్లు కంపెనీ పేర్కొంది. వాస్తవానికి గత ఏడాది జరిగిన సైబర్ ఎటాక్ కారణంగా వాజిరిక్స్‌లో ఖాతాలు కలిగి ఉన్న 40 లక్షల మంది యూజర్లు దాదాపు రూ.230 మిలియన్ డాలర్లు నష్టపోయిన సంగతి తెలిసిందే. దీంతో ఇండియాలో క్రిప్టో కరెన్సీలపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోయింది. అయితే ప్రస్తుతం క్రిప్టోలు బులిష్ జోరు కొనసాగిస్తున్నందున వినియోగదారులు తిరిగి పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించటానికి ఈ చొరవ తీసుకున్నట్లు కాయిన్ స్విచ్ పేర్కొంది. రానున్న ఎనిమిది నెలల్లో నష్టపోయిన యూజర్లు ప్రస్తుతమార్కెట్లో తమ నష్టాలను 100 శాతం తిరిగి పొందటానికి అవకాశంఉందని పేర్కొంది. ప్రస్తుతం యూజర్లు కాయిన్ స్విచ్ ఖాతాలో డిపాజిట్ చేయవచ్చని



ఫండ్స్ లేదా వాజిరిక్స్ రిలీజ్ చేసే వరకు వేచి ఉంచవచ్చని వెల్లడించింది. నేటి నుంచి కాయిన్ స్విచ్‌కేర్స్ పోర్టల్ సందర్శించటం ద్వారా నష్టాలను అంచనా వేయటంతోపాటు ఫండ్స్ డిపాజిట్ రివార్డ్ క్రెయిమ్ చేయవచ్చు.

# మైక్రోసాఫ్ట్ 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి

**బెంగళూరు, జనవరి 7:** ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. క్లౌడ్, కృత్రిమ మేధ సామర్థ్యాలను విస్తరించడం కోసం 3 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టె కంపెనీ చైర్మన్, సీ దేశంలోఓ సత్య నాదెళ్ల తెలిపారు. బెంగళూరు వేదికగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు. 2030 నాటికి కోటి మందికి ఏఐ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వబడింది. దేశంలో ప్రస్తుతం 17 కోట్ల మంది డెవలపర్లు ఉన్నారని సత్య నాదెళ్ల అన్నారు. 2028 నాటికి ఈ సంఖ్య మరింత పెరగనుంది. 30,500కు పైగా ఏఐ ప్రాజెక్టులు భారత్‌లో అభివృద్ధి దశలో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా పెట్టుబడులపై ప్రకటన చేశారు. ఎప్పుడూ లేని స్థాయిలో 3 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెడుతున్నందుకు సంతోషిస్తున్నట్లు చెప్పారు. ప్రధాని మోదీతో బేటీ అనంతరం నాదెళ్ల ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఏఐఐ విషయంలో భారత్‌ను ఉన్నత స్థానంలో నిలిపేందుకు తనవంతు కృషి చేస్తానని సత్యనాదెళ్ల హామీ ఇచ్చారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/7563.Postal Licence Regd. No. H/KAR/89/12-14